# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 | 13పేజీలు


## రాజన్న సేవలో సినీ నటుడు సుమన్



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రముఖ సినీ నటుడు సుమన్ స్వామి వారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారికి నాగిరెడ్డి మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు.

# పెద్దపల్లి లోక్‌సభ బరిలో ఎవరు..?




### - గెలుపు గుర్రాల వేటలో కాంగ్రెస్, బిజెపి
### - బలమైన అభ్యర్థిని రంగంలోకి దించనున్న కాంగ్రెస్



**సూర్య-గోదావరిఖని:**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి గట్టి పోటీ నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండగా, బిజెపి పార్టీలో సైతం ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు దాదాపు టికెట్ ఖరారు కావడంతో, సిట్టింగ్ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. అధికార కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే 29 మంది తమకు టికెట్ కేటాయించాలంటూ దరఖాస్తు చేసుకోగా ఐదుగురు పేర్లను కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ పార్టీ హై కమాండ్ కు పంపినట్లు తెలుస్తోంది. ఇందులో గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎంపీ డాక్టర్ చెలిమేల సుగుణ కుమారి, సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత, ఆసంపెల్లి శ్రీనివాస్ తో పాటు మరో పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో దివంగత జి.వెంకటస్వామి (కాకా) తనయులు గడ్డం వినోద్, గడ్డం వివేకానంద ఎమ్మెల్యేలుగా ఉండగా మళ్లీ ఆ కుటుంబానికి ఎంపీ టికెట్ ఇస్తే మిగతా సామాజిక వర్గాల నుండి, ప్రజల నుండి వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయనే ఆలోచనలో ఆ పార్టీ హై కమాండ్ ఉన్నట్లు సమాచారం. బిజెపి పార్టీ విషయానికి వస్తే గెలుపు గుర్రం కోసం ఆ పార్టీ వేటలో ఉంది. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సీనియర్ నాయకుడు ఎస్.కుమార్, రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య కూడా తమదైన శైలిలో పావులు కదుపుతుండగా, కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న ఓ నాయకుడు సైతం అతనికి ఆ పార్టీలో అవకాశం రాకపోతే బిజెపిలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ సైతం ఎంపీగా పోటీ చేసేందుకు (మిగతా 2లో)

### మాతా శిశు ఆసుపత్రిలో
# అదృశ్యమైన పాప లభ్యం
### - కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు
### - పాపను తల్లిదండ్రులకు అప్పగింత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ మాతశిశు ఆసుపత్రిలో అదృశ్యమైన పసిపాపను పోలీసులు కిడ్నాపర్ల నుండి రక్షించి తల్లిదండ్రులకు అప్పగించడంతో కథ సుఖాంత మైంది. కరీంనగర్ టౌన్ ఏసిపి గోపతి నరేందర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ మాతశిశు ఆసుపత్రిలో మూడు రోజుల పాపను తేది18-02-2024 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసారని హాస్పిటల్ సిబ్బంది సమాచారం ఇవ్వగా కరీంనగర్ టౌన్ ఏసిపి నేతృత్వంలో కరీంనగర్ 2 టౌన్ సిఐ,టాస్క్ ఫోర్స్,ఎస్బి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి (మిగతా 2లో)



### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
# కారు బోల్తా
### - త్రుటిలో తప్పిన ప్రమాదం

**సూర్య ఎండపల్లి**



సోమవారం తెల్లవారు జామున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో స్వల్ప గాయాలతో త్రుటిలో ప్రాణాలతో బయట పడ్డారు. ఆదివారం హైదరాబాద్ వెళ్లిన విప్ తిరిగి వస్తున్న సందర్భంలో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబర్‌పేట మూలమలుపు వద్ద వరంగల్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై వాహనం ప్రమాదానికి గురైంది. వెల్గటూర్ వైపు నుంచి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి విప్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆయనతోపాటు గన్మెన్లకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై ఉమాసాగర్ ఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ విప్‌తో పాటు మిగిలిన వారిని హుటాహుటిన కరీంనగర్ అపోలో ఆసుపత్రికి తరలించారు. ఆయనకు ప్రాణాపాయం లేదని స్వల్ప గాయాలయ్యాయని డాక్టర్ తెలపగా మెరుగైన వైద్య నిమిత్తం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం, ఇది ఇలా ఉండగా మా నాయకుడు చల్లగా ఉండాలని, ధర్మపురి ప్రజానీకం, అభిమానులు మాత్రం దేవుళ్ళను వేడుకుంటున్నారు.

# పెద్దపల్లి లోక్‌సభ బరిలో ఎవరు

(మొదటి పేజి తరువాయి)

సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీ నుండి అనేది ఇంకా కచ్చితంగా నిర్ణయం తీసుకోనప్పటికీ, బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన అవకాశం వస్తే పోటీకి సై అంటూ అతని సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా వరంగల్, నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానాలను అధికార కాంగ్రెస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతున్నాడంతో, పెద్దపల్లి స్థానాన్ని మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇవ్వాలంటూ ఇప్పటికే పార్టీలకు అతీతంగా కొంతమంది నాయకులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఒకటి రెండు రోజుల్లో ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పెద్దపల్లి లోక్ సభ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని మంత్రి శ్రీధర్ బాబు పార్టీ హై కమాండ్ ను కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వరుసగా గెలుస్తూ వస్తుండగా, మధ్యలో తెలుగుదేశం పార్టీ నుండి గొట్టే భూపతి, సుగుణ కుమారి రెండు పర్యాయాలు గెలుపొందగా, 2014 ఎన్నికల్లో జి.వెంకటస్వామి తనయుడు, సిట్టింగ్ ఎంపీ వివేక్ పై బాల్క సుమన్ గెలుపొందాడు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న వివేక్ ను కాదనీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వెంకటేష్ నేతను టిఆర్ఎస్ లోకి ఆహ్వానించి ఆ పార్టీ నాయకులు వెంకటేష్ నేతను గెలిపించుకున్నారు. ఆ ఎన్నికల్లో వివేక్ పోటీకి దూరంగా ఉండడం, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయినప్పటికీ పెద్దపల్లి పార్లమెంట్ స్థానంపై మక్కువ వదులుకొని వివేక్ తన కొడుకును బరిలోకి దించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పెద్దపల్లి స్థానానికి గట్టి పోటీ నెలకొందనే చెప్పుకోవచ్చు. ప్రస్తుత సిట్టింగ్ స్థానం నిలుపుకోవాలని బీఆర్ఎస్ కృతనిశ్చయంతో పని చేస్తుండగా, ఎలాగైనా గెలిచి తీరాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రత్యేక దృష్టి సారించగా గెలుపు గుర్రాల కోసం వేట మొదలు పెట్టాయి. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు కీలకం కానుండగా మూడు పార్టీల మధ్య త్రిముఖ పోరు ఉండనుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడ్డారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడంతో, అదే ఊపులో ఎంపీ స్థానాన్ని సైతం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థిని రంగంలోకి దించనుంది.

# మాతా శిశు ఆసుపత్రిలో అదృశ్యమైన పాప లభ్యం

(మొదటి పేజి తరువాయి)

విచారణ ప్రారంభించారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా పాపను తీసుకెళ్ళిన మహిళను గుర్తించారు.పెద్దపల్లి జిల్లా తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన బొమ్మ ఏ ముక్కెర కవితఏ పద్మ(35)అను ఆమెను పట్టుకొని విచారించగా ఆమెకు పిల్లలు లేనందున జమ్మికుంటలోని ఎర్రమరాజు జగ్గంరాజు(75) సలహా మేరకు కరీంనగర్ కి వచ్చి కరీంనగర్ మాతశిశు హాస్పిటల్ నందు ఎవరినైనా కిడ్నాప్ చేద్దామని పాప గురించి వెతుకుచుండగా ఒక బాబు వద్ద ఈ పాప కనిపించగా వ్యాక్సిన్ వేసుకొని వస్తానని మాయమాటలు చెప్పి పాపను తీసుకొని ఆటోలో కరీంనగర్ బస్టాండ్‌కి వెళ్ళింది. అక్కడి నుండి జమ్మికుంట బస్సులో వెళ్లి అక్కడ ఎర్రమరాజు జగ్గంరాజు అను డాక్టర్‌కి చూపించి అక్కడి నుండి పాపను తీసుకొని బస్ లో తన స్వగ్రామం తక్కళ్ళపల్లికి వెళ్ళింది. పాపను నా వద్దనే ఉంచుకొని పాపను నా స్వంత పనులకు, అవసరాల నిమిత్తం వాడుకొని డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో అట్టి పాపను కిడ్నాప్ చేశానని తెలిపింది.వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కరీంనగర్ 2 టౌన్ సిఐ వెంకటేశ్,జమ్మికుంట టౌన్ సిఐ వి.రవి,టాస్క్ ఫోర్స్ సిఐ కిరణ్ రెడ్డి వారి సిబ్బందిని కరీంనగర్ టౌన్ ఏసిపి గోపతి నరేందర్ అభినందించారు.

## హుజురాబాద్ ఎంవీఐ గా కంచె వేణు

**సూర్య, హుజురాబాద్.55**



హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా కంచె వేణును నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతవరకు హుజురాబాద్ ఎంవీఐ గా పని చేసిన ఈశ్వర్ సింగ్ ఠాకూర్ ను భైంసా చెక్పోస్ట్ కు బదిలీ చేశారు. కాగా సోమవారం ఆయన హుజురాబాద్ ఎంవిఐ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## పిడిఎస్ బియ్యం పట్టుకున్న జిల్లా అధికారులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో నమ్మదగిన రహస్య సమాచారం మేరకు గుర్తుతెలియని వ్యక్తులు దాదాపు 12 క్వింటాళ్ల బియ్యాన్ని పశువుల కొట్టంలో నిలువ చేసి ఉంచగా,వాటిని పట్టుకొని జగిత్యాల లోని ఎంఎస్ఎల్ పాయింట్ కు తరలించినట్టు జగిత్యాల సివిల్ సప్లై డిటి వరప్రసాద్,మల్యాల సివిల్ సప్లై డిటి బూసరాజు శ్రీనివాస్,మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ లు,స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్యా లు పట్టుకున్నారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ పిడిఎఫ్ బియ్యం ఎవరైనా అక్రమ రవాణా,నిల్వ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి యువసేన అధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక అమర్ నగర్ చౌరస్తా నుండి ప్రారంభమై పట్టణ పుర విధుల గుండా శివాజీ నినాదలతో కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి యువసేన వ్యవస్థపాక అధ్యక్షులు శివంగారి సతీష్ మాట్లాడాతూ మహారాష్ట్ర నుండి ప్రారంభం అయినా శివాజీ జైత్ర యాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అనేక ప్రాంతాలలో మొఘలులపై యుద్ధం చేసి హిందూ స్థాపన కొరకు కోట్లాడిన ఘనత శివాజీ ది అని తెలిపారు. నేటి హిందూ జాతికి ఆదర్శమూర్తి అలాంటి గొప్ప దేశ భక్తున్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఎస్సై మల్లేష్,నాయకులు పిన్నింటి రాజు, గాగి మల్లరెడ్డి, శివంగారి రాజేష్, వంశీ రాజ్, అభినయ్ కుమార్, రాధాస్వామి, శ్రవణ్, బొంకూరి సాగర్, మహేష్, తిరుమల్ రావు, వీరేష్, అఖిల్, రాకేష్, కావేటి రాజగోపాల్, ఉయ్యాంకర్ సాయి, కౌన్సిలర్లు మహంత, రెవెల్లి స్వామి యువసేన నాయకులు పాల్గొన్నారు...

## హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ విజేతలకు బహుమతుల ప్రదానం.

**సూర్య,కరీంనగర్ రూరల్**



52వ తెలంగాణ స్టేట్ లెవెల్ మెన్ ఉమెన్స్ హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఢిల్లీ డిఫెన్సె అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ట్రెసారర్ కనపర్తి రమేష్, ల్, శ్రీ సంజీవ్ కుమార్ అడ్వాకేట్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పాల్గొనీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు, ఈ సందర్భంగా కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ 52వ తెలంగాణ స్టేట్ లెవెల్ మెన్ %ಡ% ఉమెన్స్ హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ 2024 క్లోసింగ్ సరమోనే కార్యక్రమంలో పాల్గొని బహుమతులు ప్రధాన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ సభ్యులు, క్రీడాకారులు, విజేతలు పాల్గొన్నారు

## కౌన్సిలర్ల బాహాబాహి..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు బగ్గుమన్నాయి. పెద్దపెల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ వివాదం తో కౌన్సిలర్లు బాహబాహిక దిగారు. మున్సిపాలిటీకి చెందిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించే సందర్భంలో కొబ్బరికాయ కొట్టే సమయంలో 18 వ వార్డు కౌన్సిలర్ కొలీపాక శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్‌నాయకులు 24వ వార్డ్ కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య మధ్య ప్రోటోకాల్ వివాదం రాజుకుంది. 18వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నూగిళ్ల మల్లయ్య ను నెట్టి వేయడంతో వివాదం రాజుకుంది.దీంతో ఇరువర్గాలు బహబాహికి దిగారు. ఎమ్మెల్యే సమక్షంలో కౌన్సిలర్లు ఘర్షణకు దిగడంతో ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులను ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేశారు.

# ఎల్లప్పుడూ మీ బిడ్డగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

**- రాజకీయాలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

ఎల్లప్పుడూ మీ బిడ్డగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలోని 21 గ్రామాలకు చెందిన 95 మంది లబ్ధిదారులకు రూ.95,11,020 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీలకు, రాజకీయాలకతీతంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషీ చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్ లలో రెండు స్కీములు అమలయ్యాయని ,మిగతావి కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత,ఎంపీటీసీలు యాస్మిన్ పాషా,చారి,మమత,మంజుల ,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రషీద్,కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు చేపూరి గంగాధర్, ప్రభాకర్, వెంగలి వెంకన్న, అతికం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్,నాగండ్ల భూమేష్,కార్తీక్ గౌడ్,వినయ్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోల్పోయిన వారికే షెటర్లను కేటాయిస్తాం

## - నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రహారి గోడకు ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసిన షెటర్లను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం అక్కడ గతంలో వ్యాపార ఉపాధి కోల్పోయిన పేద వారికే తిరిగి కేటాయిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ నగర్ లో ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ వద్ద వ్యాపారం చేస్తున్న తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ %డ%ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చిరు వ్యాపారులు సోమవారం రోజు 33 వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్ రావు ను కలిసారు. సివిల్ హాస్పిటల్ ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా నూతనంగా నిర్మాణం చేసిన షెటర్లను గతంలో అక్కడ వ్యాపారం చేసి ఉపాధి కోల్పోయిన వారికే ఇవ్వాలని వినతి ప్రత్రం అందజేసి మేయర్ యాదగిరి సునీల్ రావు ను కోరారు. దీంతో మేయర్ గతం నుండి అక్కడే వ్యాపారం చేస్తున్న పేద చిరు వ్యాపారులకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు



మాట్లాడుతూ మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ల సహకారం తో నగరంలోని సివిల్ హాస్పిటల్ పహారి గోడ కు ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి... చిరు వ్యాపారులు వ్యాపారం చేస్కునేలా పేద వారి కోసం 126 షెటర్లను నిర్మాణం చేశామన్నారు. నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని పెంచడంలో భాగంగా చక్కటి షెటర్లను నిర్మాణం చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ వాటిని అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు తగిన నిర్ణయం తీస్కుందని స్పష్టం చేశారు. షెటర్ల నిర్మాణం పూర్తైనా... ప్రస్తుతం ఇండివిజల్ గా విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని... ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి షెటర్ ను నగరపాలక సంస్థ కమీషనర్ పేరుతో కేటాయించడం జరుగుతుంది దానికి సంబంధించిన పూర్తి విధి విధానాల విషయంలో తగిన నిర్ణయం తీస్కోవాల్సి ఉందన్నారు. నిర్మాణం చేసిన షెటర్లలో గత 30 సంవత్సరా లుగా అక్కడ చిరు వ్యాపారం చేసి... షెటర్ల నిర్మాణం సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతే మిగితా పేద వారికి కేటాయిస్తామన్నారు. గతంలో మా పాలకవర్గం ఇచ్చిన హామీ ప్రకారం అక్కడ ఉండి వ్యాపారం చేస్కునే వారికే తిరిగి వాటిని కేటాయిస్తామన్నారు. తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ %డ%వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన వినతి ప్రతం ప్రకారం గతం నుండి అక్కడే వ్యాపారం చేసిన వారు ఎవరెవరు ఎంత మంది ఉన్నారనేది నగరపాలక సంస్థ ద్వారా పూర్తి స్థాయి విచారణ చేస్తామన్నారు. గతంలో అక్కడ వ్యాపార ఉపాధి కోల్పోయిన నిజమైన పేద అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారికి కేటాయించిన తర్వాతే మిగితా పేద చిరు వ్యాపారులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ %డ%వెల్ఫేర్ అసోసియేషన్ చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేదలకు బాసటగా నిలవాలనిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా స్థాయి అన్ని విభాగాల అధికారులు, మండల అధికారులు హాజరయ్యారు. కలెక్టరు సమస్యలు వింటూ బాధితులు అందజేసిన అర్జీలను స్వీకరించారు. కొన్ని అర్జీలను అప్పటికప్పుడే తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 186 మంది వివిధ సమస్యలపై కలెక్టర్ కు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణం నిర్మాణాలపై కూడా అధి కారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 186 ఫిర్యా దులను స్వీకరించారు. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాల యానికి 27, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 12, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 12, కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయానికి 10, రామడుగు తహసిల్దార్ కార్యాలయానికి 7, వారధి సొసైటీ కార్యాలయానికి 6 ఫిర్యాదులు వచ్చాయి. రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 96 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంటలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని ఆరే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు చత్రపతి శివాజీ మహారాజు జయంతి ని జమ్మికుంట ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కాట్మండి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణ శివారులోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు ప్రభుత్వం శివాజీ జయంతి వేడుకలను అధికారికంగా జరిపి ంచాలని కోరారు కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు శివన్న బాబు రావు నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు కిషన్ రావు ప్రభా కర్ షాకర్మన్ రాములు మండల్ నాయకులు భుజంగరావు తిరుపతి అన్ని గ్రామాల ఆర్య సంక్షేమ సంఘం నాయకులు కుల బంధువులు పాల్గొన్నారు.



# విద్యార్థుల వరుస ఆత్మహత్యల పై ప్రభుత్వం స్పందించాలి

## - AIAYS మండల అధ్యక్షులు పారునంది జలపతి.

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణలో ఇటీవలే సాంఘిక సంక్షేమ హాస్టల్లో గత 15 రోజులలో ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని ఆల్ ఇండియా అంబే ద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే సూర్యాపేట మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ హాస్టల్ లో గత కొన్ని రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య లపై ప్రభుత్వం ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో విద్యార్థుల పట్ల వాస్తవంగా ఏం జరుగుతుందో తెలుసుకొని పిల్లలకు మానసికంగా మనోధైర్యం నింపి,వారి చదువుకు తోడ్పాటుగా ప్రతి సంక్షేమ హాస్టల్లో ఒక సైక్రియాటిస్ట్ వైద్యుని ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులు ఆత్మహత్యలు చాలా బాధాకరం ఆవేదన వ్యక్తం చేస్తూ,దుఃఖ సాగరంలో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మనోధైర్యం కల్పింస్తూ ప్రతి విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. అంతేకాకుండా రంగారెడ్డి జిల్లా జన్వాడలో మత చాందస వాదులు దళిత కుటుంబాలపై పాశవికంగా దాడి చేసి,తీవ్రంగా గాయపరిచిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కోయడం మురళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్,మండల కార్యవర్గ సభ్యులు సముద్రాల మల్లేష్, బాలాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గోదేర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం భూమిపూజ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం చీమల కుంటపల్లె గ్రామ ంలో చత్రపతి శివాజీ మహా రాజ్ 394 జయంతిని పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బామండ్ల రవీందర్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుసుంబ నవీన, బుడిగే నర్సయ్య ,గ్రామ పెద్దలు దానబోయిన లక్ష్మయ్య ,బుడిగే రామయ్య ,చంద్రయ్య, బాలరాజు, రాజేశ్వరరావు,, మహేందర్ ,వెంకన్న, రాజయ్య, మల్లేశం, యువకులు నరేష్, సంతోష్, శ్రీకాంత్, వీరేశం, హరీష్, తిరుపతి, మల్లేశం, ప్రభాకర్, కృష్ణమూర్తి ,మధు, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజ్ కుమార్ ,రుక్మయ్య, అంజయ్య ,హరీష్ ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన బిల్లు చారిత్రాత్మకం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి

**సూర్య - మానకొండూర్ :**



కుల గణన బిల్లుకు అసెంబ్లీ అమోదం తెలపడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి అన్నారు. సోమవారం జన కుల గణన బిల్లు ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కానుగంటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కుల గణన ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మెమెంతో మాకంతా అనే విధంగా తెలంగాణ శాసన సభ కుల గణన తీర్మానాన్ని చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా కార్యదర్శి గసికంటి సంపత్,జిల్లా అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రామిడి తిరుమల్ రెడ్డి, మీసా సత్యనారాయణ, ఎడ్ల శ్రీధర్, బాకారపు శ్రీనివాస్,దేవయ్య, జడలు రమేష్, గుడాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అఖిలభారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ను జిల్లా అధ్యక్షులు నాగరపు సత్యనారాయణ, యాదవ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు మంచాలపోచన యాదవ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ మహాసభ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్ ను రూపొందించడం జరుగుతుందని ఇది గత 20 సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మయాదవ్, రాష్ట్ర సభ్యులు బాస వేణ మల్లయ్య యాదవ్, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగుండేటి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంచాల రవీందర్ యాదవ్, కాల్వ మల్లేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట మల్లు యాదవ్ యూత్ జిల్లా అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, మహిళా జిల్లా ఉపాధ్యక్షులు వైజయంతి యాదవ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి రాజకుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేముసాని రవీందర్ యాదవ్,రాజ్ కుమార్ యాదవ్, గిరవేణి శ్రీనివాస్ యాదవ్, గడ్డి రాముల యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి యాదవ్ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు సాయి వేణి రవీందర్ యాదవ్ కొత్తపల్లి మండల అధ్యక్షులు జిట్టవే నీ పరుశరామ్ యాదవ్, కాల్ అశోక్ యాదవ్,ఆవుల సంపత్ యాదవ్, నల్లంగి కొమురయ్య యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముదుబిడ్డ స్త్రీని గౌరవించి,హిందుధర్మానికి వన్నే తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దూకిడి తిరుపతి,గౌరవ అధ్యక్షులు కొడగాని కిషన్ రావులు అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా సైదాహర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లిలో అరెకుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. విగ్రహం వద్ద జెండాను ఎగరవేసి స్వీట్లు,పండ్లు పంపిణి చేశారు. శివాజీ ఘన చరిత్రను,ప్రజలకు చేసిన సేవను ప్రజలకు వివరించారు. సైదాపూర్ ప్రధాన రహదారి నుండి దాదాపు 2కిలోమీటర్ల మేరా రోడ్డు నిర్మాణం లేక నానా ఇబ్బందులు పడు తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టెల దృష్టి సరించాలని వారు వేడుకున్నారు. వర్షకాలంలో సైదాపూర్ నుండి గర్రెపల్లేకు రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి మాజీసర్పంచ్ ఆవునూరి పాపయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి మొకిడి తిరుపతి, సింగిల్ విండో డైరక్టర్ మోహన్ రావు, కమిటి సభ్యులు దేవారాజు, శ్రీనివాస్,రాజేశ్వర్రావు, చిరంజీ, శ్రీనివాస్, కుమార్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, వేణుగోపాల్, వెంకటేష్ పాల్గొన్నారు.



# కూల్చిన గుడిసే వాసులకు నష్టపరిహారం ఇవ్వాలి

## - ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి అఖిలపక్ష పార్టీల నేతల డిమాండ్

**సూర్య -కోరుట్ల**

గూడు కోసం ప్రభుత్వ స్థలంలో గుడిసెలు శాశ్వత నివాసాలు, ఏర్పాటు చేసుకున్న పేదల ఇండ్లను, అర్ధరాత్రి దౌర్జన్యంగా కూల్చేసిన ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించి, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అఖిలపక్ష పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈనెల 16న జంబి గద్దె వద్ద జ్యోతిరావు పూలే అంబేద్కర్ నగర్ ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలు ఇండ్లను తొలగించిన, తీరును నిరసిస్తూ అఖిలపక్షాలు ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులతో సోమవారం సి ప్రభాకర్ భవన్ ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ శివారులోని,సర్వే నెంబర్ 922, 923,లోని సుమారు 52 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్నట్టు గుర్తించిన, భూ పోరాట నేతలు ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకోవడం జరిగిందన్నారు. ఏళ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న వారంతా ఒక్కటై ఇండ్ల స్థలం కోసం అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం దృష్టికి ర్యాలీలు, ధర్నాలు, కలెక్టరేట్ దృష్టికి తెచ్చిన, ఎలాంటి ప్రయోజనం లేదని ఆర్థిక భారం



ఎగలేక 80 గుడిసెలను స్థిర నివాసాలుగా మలుచుకోగా మరికొందరు ఇటుకలతో ఒగదిని నిర్మించుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. లక్ష రూపాయలు అప్పు తెచ్చి నిర్మించుకున్న ఇండ్లు గత గురువారం అర్ధరాత్రి ఎలాంటి హెచ్చరికలు, నోటీసు లేకుండా వందల మంది పోలీసుల బలగాలతో, ప్రభుత్వ అధికారులు జెసిబి లతో ఆ ఇండ్లను కూల్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదలు వేసుకున్న గుడిసెలపై దౌర్జన్యకాండ ప్రదర్శిస్తుందన్నారు. కోరుట్లలో కూల్చిన ఇండ్లలో విలువైన వస్తువులు వంటగ్యాస్, సిలిండర్ సామాగ్రి, కుట్టుమిషన్లు ధ్వంసం అయ్యాయని, రాష్ట్రంలో ఎంపీ ఎమ్మెల్యేల స్థాయిలో ప్రజాప్రతినిధులు చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములను, కబ్జా చేసిన ఏ అధికారి పట్టించుకోని దాఖలాలు లేవని,ప్రభుత్వ భూమిలో నిలువ నీడ లేని పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం కబ్జా పేరుతో దమన కాండ ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాజ్యాంగం ప్రకారం గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. నిలువ నీడలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పట్టాలు ఇవ్వాలని పోరాట నేతలు ఏడుగురుపైన పలు సెక్షన్ల కింద అక్రమంగా కేసులు బనాయించి, జైల్లో పెట్టారని వారిని బే షరతుగా విడుదల చేసి, కేసులు కొట్టివేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీ నేతలు చేన్నవిశ్వనాథం,సుతారి రాములు, పెటభాస్కర్, చింత భూమేశ్వర్, ఎండి చౌదరి,భీమయ్య, నరేందర్, సామల రాజేశం అందేవంశీకృష్ణ, అందే రామయ్య,ఎండి సమీర్, రామిల్ల రాంబాబు, సాంబారి మహేష్, గుడిసె వాసులు తదితరులు, పాల్గొన్నారు.

## నమస్తే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య -కోరుట్ల**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమస్తే కార్యక్రమాన్ని డిస్లడ్జింగ్ ఆపరేటర్లుగా పేర్లు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 25 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని , కోరుట్ల పట్టణంలో గల ప్రతి ఒక్క డిస్లడ్జింగ్ ఆపరేటర్ ఇట్టి కార్యక్రమంలో నమోదు చేసుకుని వినియోగించుకోవాల్సినదిగా కోరినారు. ఇట్టి దానిలో నమోదు చేసుకున్న వారికి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ మరియు పి పి ఈ కిట్లు లభిస్తాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి జూనియర్ అకౌంట్ ఆఫీసర్ శివ కుమార్ సానిటరీ ఇనస్పెక్టర్ గజానంద్ UDRI T.రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ పాల్గొన్నారు.

## ఎండపల్లి, తహాశీల్దార్ గా భాధ్యతలు స్వీకరించారు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల తహాశీల్దార్గా సోమవారం రవికాంత్ భాధ్యతలు స్వీకరించారు,ఈ కార్యక్రమంలో , నాయబ్ తహాశీల్దార్ అనిల్ కుమార్ ,రెవెన్యు పరిశీలకులు వంగల కరుణాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య జగిత్యాల**



ఇటీవల ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ మొదటి, తృతీయ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో విజయదుందుభి మోగించారు. ప్రథమ సెమిస్టర్ బిఎస్సి లైఫ్ సైన్స్ విభాగంలో బత్తుల శరొన్ 9.41,బికాం విభాగంలో సైమా తహరిమ్ 9.18, ఆడెపు హరిని రాజ్ 9.0 సాధించి యూనివర్సిటీలో ప్రథమ స్థానాన్ని పొందారు. తృతీయ సెమిస్టర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమేష్, అధ్యాపక బృందం సిబ్బంది అభినందించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్, ఐలాపూర్, ధర్మారం, తిమ్మయ్యపల్లి, పైడిమడుగు, జోగిన్ పల్లి,చిన్న మెట్ పల్లి,మోహన్ రావుపేట, గుమ్లాపూర్, వెంకటా పూర్, మాదాపూర్, సంగే%శీ%, నాగులపెట్ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు 4,605,336/- నలపై ఆరు లక్షల ఐదువేల మూడువందల ముప్పై ఆరు రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. తోట నారాయణ. నాయకులు జెడ్పిటిసి. దారిశెట్టి లావణ్య రాజేష్, చీటీ వెంకట్రావు, జగన్ రావు. సంకే రాకేష్ మహా తేజ. శేఖర్. నరసయ్య మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికీ చేయూత

### - ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామానికి. చెందిన ఎండి తన్వీర్ ఇటీవలే అనారోగ్యంతో హైదరాబాదుకు చికిత్స నిమిత్తం వెళ్లగా విషయం తెలుకున్నా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఒక లక్ష రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ. తోట నారాయణ స్థానిక తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య నాయకులు జెడ్పిటిసి, దారిశెట్టి లావణ్య రాజేష్, చీటీ వెంకట్రావు, జగన్ రావు, సంకే రాకేష్ మహా తేజ, శేఖర్. నరసయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



ఎండ పల్లి మండల కేంద్రము లో చత్రపతి శివాజీ 394 జయంతిని పురస్కరించుకొని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు ఛత్రపతిశివాజీ.అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ దాసరి నగేష్ ఉపాధ్యక్షుడు బొంగాని తిరుపతి సభ్యులు, రాజేందర్, సుధీర్, రవి ,ప్రశాంత్, రవి, అంజి తదితరులు,పాల్గొన్నారు




## బెస్ట్ ప్రెసిడెంట్ గా కమలకు అవార్డు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల కోటి నవ దుర్గ మహిళా లయన్స్ క్లబ్ కు మంచి సేవలను అందిస్తున్న ఆడెపు కమల కు నిర్వాహకులు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డుతో సన్మానించారు. సోమవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో 2022-23 సంవత్సరానికి కమలకు క్లబ్ గవర్నర్ అనుమల్ల రాజరెడ్డి, ఉప గవర్నర్ నారాయణ రెడ్డిలు ఈ అవార్డు ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కమలను పలువురు కోటి నవ దుర్గ మహిళా లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అద్వర్యంలో సోమవారం జగిత్యాల లోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు జరిగాయి. ఇందులో వివిధ ప్రాంతాల నుండి చాలా మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విశేష ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 21,22 తేదీ సికింద్రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శులు మహేందర్ ,శ్రీనివాస్, సాగర్ అరుణ్ ,నరేష్ ,మహిపాల్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కోచ్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి కోసం చేస్తున్న సర్వే రద్దు చేయాలి

### - జగిత్యాలలో రైతుల ధర్నా

**సూర్య జగిత్యాల**



ఎన్ హెచ్ 63 జాతీయ రహదారి నిర్మాణం కోసం చేస్తున్న సర్వే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హన్మాజీ పేట్, పెరకపల్లి, తిప్పన్నపేట, చర్లపల్లి, చల్గల్, తాటిపల్లి రైతులు సోమవారం జగిత్యాల పాత బస్ స్టాండ్ వద్ద రోడ్డు పై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సర్వే లో తమ భూములు కోల్పోతున్నామని, ప్రాణాలైనా అర్పిస్తాం కాని తమ భూములు వదులుకోమని స్పష్టం చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు.

## ఘనంగా చిత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం గోదురు ,వర్షకొండ గ్రామాలలో చిత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాయ్ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సోమ ప్రభాకర్, చంద్రశేఖర్ ,అశోక్, బండి గోపాల్, రామగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన జిల్లా సంక్షేమ అధికారి

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వాణిశ్రీ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఇందిరా భవన్ లో సోమవారం కలిసి పుష్ప గుచ్ఛమ్ అందజేశారు. ఎమ్మెల్సీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆకుల నాగరాజు ఉన్నారు.

# హెల్మెట్ పెట్టుకోవడాన్ని బాధ్యతగా భావించండి

**-ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం... -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడాన్ని ఇబ్బందిగా కాకుండా బాధ్యతగా భావించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ మన ప్రాణాలను కాపాడుతుందనే వాస్తవ విషయాన్ని వాహనదారులు గమనించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు సోమవారం రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ధరించడం ద్వారా జరిగే భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నగరంలో పోలీసులు హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ స్థానిక ఎన్టీపిసి లోని మేడిపల్లి సెంటర్ వద్ద ప్రారంభం కాగా సిపి శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మేడిపల్లి సెంటర్ నుండి ప్రారంభం అయిన ర్యాలీ ఎఫ్.సి.ఐ క్రాస్ రోడ్, మున్సిపాల్ టీ జంక్షన్, ప్రధాన చౌరస్తా, ఫైవింక్లయిన్ మీదుగా తిరిగి పట్టణంలోని ప్రధాన చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ రూల్స్ పాటించాలని



కోరారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో బాధ్యత, విధిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డుపై ఎవరు ఉన్నా లేకున్నా ట్రాఫిక్ రూల్స్ పాటించుకుంటూ వెళ్లాలని సూచించారు. ప్రతి మోటార్ సైకిల్ వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందని, ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణా పాయస్థితి నుంచి బయటపడతారనే వాస్తవ విష యాన్ని వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అమెరికా లాంటి దేశంలో నిర్మాను ష్య మైన రోడ్లపై కూడా ట్రాఫిక్ సిగ్నల్ పడే వరకు ఆగి సిగ్నల్ పడిన తర్వాతనే వెళ్లడం జరుగు తుందని వివరించారు. హెల్మెట్ లేకుండా ప్ర యాణం చేసే సమయంలో ఫోటోలు తీసి తమ పోలీసులు వేసే జరిమానాలతో బాధపడడం, ఆ తర్వాత ప్రభుత్వం ఏమైనా రాయితీ ప్రకటిస్తుందా అని ఎదురు చూడాల్సిన అవసరం ఎందుకని సిపి ప్రశ్నించారు. సిగ్నల్స్ జంప్ చేసి వెళ్లడం రాంగ్ రూట్స్ వెళ్లడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి, అందరూ ప్రాణం విలువ తెలుసుకొని హెల్మెట్ పెట్టుకోవాలని సూచిం చారు. రామగుండం కమిషన్ పరిధిలోని వాహన దారులు హెల్మెట్ ధరించి హైదరాబాద్ ప్రజలకు ఆదర్శంగా మారాలని పోలీస్ కమిషనర్ శ్రీని వాసులు కోరారు. అనంతరం హెల్మెట్ తప్ప నిస ిరిగా వాడాలని అవగాహనా కల్పించే కొన్ని పోస్టర్లను సిపి ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్య క్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఆర్టీవో రంగా రావు, ఎంవీఐ భీమ్ సింగ్, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ప్రమోద్ రావు, టూ టౌన్ సీఐ ఎన్.ప్రసాదరావు, రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రైతుబిడ్డ తోట రమేష్ కు ఓయూ డాక్టరేట్ పట్టా ...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని అప్పన్నపేట గ్రామానికి చెందిన తోట రమేష్ ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్. వి బి నరసింహ పర్యవేక్షణలో " యాన్ ఇంటిగ్రేటెడ్ క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్క్ విత్ హైబ్రిడ్ అట్రిబ్యూట్ బేస్డ్ ఎన్క్రిప్షన్ అండ్ మల్టీ లేయర్ ఎన్క్రిప్షన్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను పరీక్షల విభాగం ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టరేట్ ప్రకటించారు. అప్పన్నపేట గ్రామ వ్యవసాయ కుటుంబం తోట. జయ మల్లయ్య దంపతులకు జన్మించిన తోట రమేష్ చిన్ననాటి నుండి ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని, చదువులో చురుకుగా ప్రతిభ కనబరిచేవాడు పాఠశాల స్థాయిలో, ఇంటర్ , డిగ్రీ తన విద్యాభ్యాసంలో ఎప్పుడు ప్రథమ స్థానంలో నిలిచి మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఓయూ వేదిక నిర్వహించిన తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేస్తూ, తన పీహెచ్డీ లక్ష్యాన్ని పూర్తి చేశాడు. రమేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించడం పట్ల మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తన పీహెచ్డీ సాదించేందుకు సహకరించినా గైడ్ ప్రొపెస్సర్ నరసింహ సర్ కి, మిత్రులులకు మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞత తెలియజేశారు.

## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది ఈశ్వర్, ఐటి సిబ్బంది కిరణ్, వరప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ధర్మరక్షణ కోసం పాటుపడాలి.

**- మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం**

**సూర్య జూలపల్లి**



యువత ధర్మ రక్షణ కోసం పాటు పడాలని కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం పిలుపునిచ్చారు. మండల కేంద్రం శివాజీనగర్ లో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దారబోయిన నరసింహం మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ భారత దేశ యువతకు ఆదర్శమని శివాజీ మహరాజ్ చరిత్ర స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆడవారిని గౌరవించి,హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని కొనియాడారు. తల్లులు పిల్లలకు బాల్యం నుండే శివాజీ మహరాజ్ ఆశయాలను బోధించాలని యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చత్రపతి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. యువత ధర్మాన్ని రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, గుమ్మడి సంతోష్ పహిల్వాన్,మెండె సాయిరాం, శ్రీనివాస్, దీకొండ వెంకటేష్,సిరికొండ మహేష్,ఆవుల శ్రీనివాస్,సతీష్,వెంగళ శ్రీనివాస్,సింగిరెడ్డి నిశాంత్ రెడ్డి, కొప్పుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు.

**- జాతర పనులను పరిశీలించిన సీఐ జగదీష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ లో నిర్వహిం0చే సమ్మక్క సారలమ్మ జాతర పరిసర ప్రాంతాలను సుల్తానాబాద్ సిఐ జగదీష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేస్తున్న వసతులను కమిటీ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటు, స్నానాల గదుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వైద్య సిబ్బంది, ట్రాఫిక్ నిబంధనల వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు. రహదారి మరమతుల ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై బి ఓంకార్ యాదవ్, సిబ్బందికి సూచించా మన్నారు. జాతరకు వచ్చి మహిళలపై, యువతులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. ప్రశాంత వాతావరణంలో సమ్మక్క సారలమ్మ జాతర సంబరాలు జరుపుకోవాలని, కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్, జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, ఎంపీటీసీ గూడేపు జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతరకు టీ షర్టు అందజేత

**-ఆవిష్కరించిన తహసిల్దార్ ఆరిపోద్దిన్**

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు మండల కేంద్రంలోని ప్రముఖ వస్త్ర నిలయం వేణు షాపింగ్ మాల్ యజమాని వేణు టీ షర్ట్ లను అందజేశారు. ఆ టీషర్టను జాతర ప్రాంగణంలో తహసిల్దార్ ఆరిపోద్దిన్, కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ నెల 21, 22వ తేదీల్లో జరిగే సమ్మక్క సారక్క జాతర గాను ఆలయ కమిటీ వాలంటీర్లు వేసుకునేందుకుగాను ఈ టి షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ సంధాని, గ్రామ కార్యదర్శి గర్రెపల్లి నరేష్, కమిటీ సభ్యులు గుండె నర్సయ్య, దండే సదయ్య, కోయరాజు, జవరాజు, సోమరాజు, తుండ్ల కనకయ్య, సింగం మల్లేష్, సింగం కనకయ్య, మంద రాములు, రణధీర్, కారోబార్ రాచకొండ భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ భవనన నిర్మాణానికి శంకుస్థాపన

**-నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కొత్తగా నిర్మించే క్రిటికల్ కేర్ భవనానికి సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో క్రిటికల్ కేర్ యూనిట్ ను ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని వివరించారు. స్థానిక మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.16.20 కోట్ల తో క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం



సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇక్కడి ప్రభుత్వాసుపత్రిని మరో 50 పడకలతో విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ముందుగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కి అధికారికంగా సోమవారం రాజ్ ఠాకూర్ అడుగుపెట్టారు. ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట ప్రకారం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తానని, ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన నేరుగా తన కార్యాలయానికి వచ్చి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని, మొదటిసారిగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాజ్ ఠాకూర్ దంపతులను పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతో సన్మానించారు.

# శివాజీ స్ఫూర్తితో యువకులు ముందుకు సాగాలి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య, హుజురాబాద్

భారతదేశ చక్రవర్తుల్లో ఛత్రపతి శివాజీ కి ప్రత్యేక స్థానం ఉందని, ఆయన స్ఫూర్తితో నేటి యువకులు ముందుకు సాగాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని 18 వ వార్డులో గల ఆరె వాడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యత కోసం ఛత్రపతి శివాజీ పరిపాలన తీరు అమోఘమని, దేశభక్తిలో ఆయనకు సాటి లేదని అన్నారు. ఆరె క్షత్రియులు ధైర్య సాహసాలకు పెట్టింది పేరని, వారు నిబద్ధతతో ఉంటారని అన్నారు. హుజురాబాద్ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంటపం ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సహాయ





సహకారాలు అందిస్తానని అన్నారు. అన్నా అంటే నేనున్నా అని మీ వద్దకు వస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ ప్రతాప మంజుల, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వానమామలై జగన్మోహనాచార్యులు, కౌన్సిలర్లు ముక్క రమేష్, కుమారస్వామి, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, తోగరు సదానందం, గందె శ్రీనివాస్, రెడ్డి నర్సింహారెడ్డి, ఆరె సంఘం ప్రతినిధులు భూసారపు బాపూరావు, శంకర్, వెంకటేశ్వర్లు, తిరుపతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

**- పట్టణంలో బైక్ ర్యాలీ.....**

ఛత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఆరె క్షత్రియులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం బోర్నపల్లి రోడ్ లోని అహల్యనగర్ వద్ద గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

# జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తూ నిరసన

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద ఫోటో & వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా రాప్తాడు బహిరంగ సభ ను కవర్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పైన జరిగిన దాడిని ఖండిస్తూ నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద ఫోటో, వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ.షుకూర్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై రాప్తాడు బహిరంగ సభ వద్ద దాడి చేయడం అమానుషం అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఓ జర్నలిస్టుపై ఇలా దాడి చేయడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నామని దానికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోటో అండ్ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వడ్లూరి నరేష్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై తరచూ దాడులు జరగడం శోచనీయమని.... ఫోటో జర్నలిస్ట్ శ్రీ కృష్ణ పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా భావించే మీడియాపై దాడులు జరగడం సరికాదని అన్నారు.ఈ దాడులను సమాజంలో ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జర్నలిస్ట్ లపై దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఫోటో , వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ షూకుర్, ప్రధాన కార్యదర్శి నరేష్ వడ్లూరి, వైస్ ప్రెసిడెంట్ దాడి సంపత్ కుమార్,ట్రెజరర్ జన్నారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ సలీం, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సదానందం,దండు సంపత్, ఎండీ నయీం, చంద్ర సుధాకర్, అంజయ్య, సుధాకర్, అనిల్ కుమార్, సుధీర్,మహిధర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మించాలని మంత్రి పొన్నంకు వినతిపత్రం

సూర్య గన్నేరువరం



గన్నేరువరం నుండి మనేరు మీదుగా కరీంనగర్ బ్రిడ్జి నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము ,సహాయ కార్యదర్శి గుండా వెంకటేష్ ప్రవీణ్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎల్ఎండి నిర్మాణం జరిగినప్పుడు గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల ప్రజలు భూములను, బావులను కోల్పోవడం జరిగిందని ఎల్ఎండి నిర్మాణానికి ముందు గన్నేరువరం నుండి కరీంనగర్ వెళ్లడానికి కేవలం 9 కిలోమీటర్లు ఉండేదని ఎల్ఎండి నిర్మాణం తర్వాత గన్నేరువరం మండలానికి 45 కిలోమీటర్లు దూరం పెరిగిందని అన్నారు. దీంతో ఈ మూడు మండలాల ప్రజలకు గత 50 సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువుకోవడానికి వెళ్లడానికి వ్యవసాయదారులు ప్రజలు ఆసుపత్రులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానేరుపై బ్రిడ్జిలు నిర్మించి ఈ మూడు మండలాల ప్రజలకు సహకరించగలరని మంత్రి పొన్నం ప్రభాకర్ నీ కలవడం జరిగిందని అన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

సూర్య జగిత్యాల ప్రతినిధి:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్, డిఆర్డిఓ సంపత్ రావు, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప పునప్రతిష్ట మహోత్సవం.

## - హాజరైన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణంలో అపర శబరిమల గా పేరుగాంచిన శ్రీ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి పునః ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయప్ప ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు హిమవంతరావు ఆధ్వర్యంలో అయ్యప్ప పున ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరగగా, సోమవారం అయ్యప్ప స్వామి వారి మూలవిరాట్ పున ప్రతిష్ట కార్యక్రమం శ్రీశ్రీశ్రీ మధుసూదనంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ,సాయి సుధీర్ శర్మ,శ్రీ గంగవరం నారాయణ శర్మ,విజయ రాఘవ శర్మ వేదమంత్రోత్సరణల మధ్య ప్రాణప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్,పట్టభద్రుల ఎమ్మెల్సీ మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి,జడ్పిటిసి అశ్విని జాదవ్, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేందర్, వివిధ పార్టీల నాయకులు,వివిధ గ్రామాల తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల భక్తులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 37 దరఖాస్తులు

## -అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

సూర్య రాజన్న సిరిసిల్ల.



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణికి 37 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ శాఖకు 20, సర్వే శాఖకు 3, డీ ఎంహెచ్ఓ, సిరిసిల్ల మున్సిపల్, డీపీఓ కార్యాలయాలకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఆర్డీఓ, తంగళ్ళపల్లి ఎంపీడీవో, ఎస్పీ, ఏరియా ఆస్పత్రి, ఉపాధి కల్పన, విద్య శాఖకు, మిషన్ భగీరథ వారికి ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చాయి.ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధుసూదన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

– జిల్లా కలెక్టరేట్ క్షేత్ర పరిశీలనకు ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం క్షేత్ర పరిశీలనకు వచ్చారు. %×ణజా% లోని అన్ని కార్యాలయాలను సందర్శించి, కార్యకలాపాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ఎన్.ఖీమ్యా నాయక్ ను కలిశారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పప్పుల సురేష్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



గోదావరిఖని లో జరుగుతున్న భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్)తెలంగాణ 4 వ త్రైవార్షిక రాష్ట్ర మహాసభలో కరీంనగర్ జిల్లా కి చెందిన పప్పుల సురేష్ ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందు నుండి జాతీయ బావజాలం తో వివిధ స్థాయిలలో బాధ్యతలు నిర్వహించి నేడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సురేష్ గా నియామకం కావడంపట్ల జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు సురేష్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. గోదావరిఖని మహాసభలకు జిల్లా నుండి నాయకులు పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్, నోముల ప్రసాద్, రేణికుంట శంకర్ తదతర కార్యకర్తలు హాజరయ్యారు.

# ధైర్యసాహసాలకు.. వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సూర్య జగిత్యాల



ధైర్య సాహసాలకు వీరత్వానికి చత్రపతి శివాజీ ప్రతీక అని కరీంనగర్ పట్టపదుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల మండలం గుట్రాజ్ పల్లిలో సోమ వారం శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్రాజ్పల్లిలో రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా అని పేర్కొన్నారు. అందరికి ఆదర్శప్రాయడు శ్రీరామచంద్రమూర్తి అని అన్నారు.జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, స్థానిక నాయకులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులను అభినందించారు. వీరత్వానికి మారుపేరు శివాజీ.. తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు అని తెలిపారు. మొఘలు సామ్రాజ్యవాదాన్ని ఎదురించి, నిలబడిన శివాజీ జీవితం అందరికి ఆదర్శప్రాయం అని అన్నారు. శివాజీ హిందూ దేవాలయాల పరిరక్షణతోపాటు ఇతర మతాలను గౌరవించారన్నారు. హిందూ సామ్రాజ్య విస్తరణలో భాగంగా అన్ని మతాల వారికి సైన్యంలో ఉద్యోగాలు కల్పించి, పరమత సహనం పాటించారని కొనియాడారు.ఈ గ్రామంతో తనకు తాను పంచాయతీ సమితీ కాలం నుండే అనుబంధం ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో పల్స్ పోలియో విజయవంతం చేయాలి

## - సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మార్చి 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై వైద్య, ఐసీడీఎస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, సెస్, లయన్స్, రోటరీ క్లబ్, జిల్లా సంక్షేమ శాఖ, వివిధ శాఖల అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని అదనపు కలెక్టర్ చాంబర్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ నుంచి 5 వ తేదీ దాకా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రతీ స్కూల్ ప్రార్థన సమయంలో, మున్సిపల్, గ్రామ పంచాయతీ చెత్త సేకరించే సమయంలో వాహనాలపై ప్రచారం చేయాలని ఆదేశించారు.



మహిళా సంఘాల సిబ్బందికి, అంగన్వాడీలకు వచ్చే తల్లులకు బాధ్యులు అవగాహన కల్పించాలని సూచించారు. బస్టాండ్, మార్కెట్, ఇతర రద్దీ ప్రాంతాల్లో పోస్టర్లు, బ్యానర్లు పెట్టేందుకు, పల్స్ పోలియో చుక్కలు వేసే రోజుల్లో వైద్య సిబ్బందికి టోపీలు, ఆహార పదార్థాలు ఇచ్చేందుకు రోటరీ, లయన్స్ క్లబ్ బాధ్యులు సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు. అన్ని శాఖల అధికారులు కూడా అందరికీ కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు. ఇటుక బట్టీలు, ఇతర పనులు చేసే కూలీల పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐదేండ్ల లోపు వయసు ఉన్న పిల్లల తల్లితండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఐదేండ్ల లోపు పిల్లలు మొత్తం 44,770 మంది ఉన్నారని ఇంచార్జీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత తెలిపారు. జిల్లాలో మొత్తం 394 కేంద్రాలు ఏర్పాటు చేసి, పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. సమావేశంలో ఇంచార్జీ డీఎంహెచ్ఓ డా. రజిత డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీ రాములు, డీపీఓ వీర బుచ్చయ్య, ప్రోగ్రామ్ అధికారి డా.నయీమా, సీడీపీఓ లు ఎల్లయ్య, అలేఖ్య, మున్సిపల్ ఈఈ ప్రసాద్, జీసీడీఓ పద్మజ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రికి సిరిసిల్ల పద్మశాలి సంఘం కృతజ్ఞతలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సిరిసిల్ల పద్మశాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు బీసీ కులాల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కులగణనతో రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ కులాలకు అన్ని రంగాలలో అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. రాజ్యాధికారంలోనూ దామాషా పద్ధతిన బీసీ కులాలకు అవకాశం దక్కనుందని గోలి వెంకటరమణ తెలిపారు. సబ్బండ వర్గాలకు మేలు చేకూర్చే విధంగా కులగణన బిల్లుకు ఆమోదం తెలిపేలా చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోలి వెంకటరమణ తో పాటు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపాలిటీలో 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి ఒకే దగ్గర పని చేయటం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. సిరిసిల్లలో లైసెన్సుడు టౌన్ ప్లానర్స్ పది నుంచి 16 మంది ఒక వర్గానికి చెందిన వారు ఉండగా ఒక్కరు మాత్రం వేరే వర్గానికి చెందినవారు. సిరిసిల్లలో ఒక వర్గానికి చెందిన వ్యక్తి యొక్క ప్లాన్లు చేస్తే అతనియే సక్సెస్ అవుతూ పర్మిషన్స్ వస్తున్నాయి. ఇంకో వర్గానికి చెందిన 16 మంది ప్లానర్స్ ప్లాన్లను ఏదో ఒక కారణంచే రిజెక్ట్ అవుతున్నాయి. కారణం టిపిఓ అన్సార్ అవినీతికి అలవాటు పడిన అధికారి ఒక టౌన్ ప్లాన్ దగ్గరి నుండి అత్యధికంగా ప్లాన్లు ఓకే చేస్తూ ఆయన ద్వారా అక్రమ సంపాదన చేస్తున్నాడు. అందువల్ల ఇది సాధ్యమవుతుందని అతనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఈ అధికారి పాలక పాలక పక్షానికి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ కు చెందిన అవినీతి పనులకు అండగా ఉంటూ వాళ్ళ అక్రమ నిర్మాణాలకు ఎలాంటి డామేజ్ లేకుండా వాళ్ల అక్రమాలకు వంతపాడుతున్న ఇలాంటి వారిని ఉద్యోగం నుండి తొలగించి విచారణ జరిపించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ అన్నారు.

## గత తరానికి నేటితరానికి వారధి నెలకొల్పేదే సాహిత్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రచయితల వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో కవితలు, కథలు, పాటలపై బాలలకు కార్యశాలను కుసుమ రామయ్య బాలల ఉన్నత పాఠశాల సిరిసిల్లలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షులు జూకంటి జగన్నాథం మాట్లాడుతూ నేటితరం బాలల్లో సామాజిక స్పృహ లోపించింద ని గత తరానికి నేటి తరానికి వారధి నెలకొల్పేదే సాహిత్య ప్రక్రియ అని అన్నారు. విద్యార్థులు సామాజిక అంశాలను ఎన్నుకొని కథలు,కవితలు, పాటలు రాయాలని సూచించారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణ రెడ్డి,నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ ఎడిటర్ పత్తిపాక మోహన్ ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నారని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని పిల్లలను కోరారు. చిన్నతనం నుండి పిల్లల్లో సాహిత్య అభిరుచిని కలిగించాలని వారు కథలు, కవితలు, పాటలు ఎలా రాయాలో ఈ కార్యశాలలో బోధించడం జరుగుతుందని అన్నారు. కథలపై గరిపెల్లి అశోక్,కవిత్వంపై బూర్ల వెంకటేశ్వర్లు, అన్నవరం దేవేందర్, పాటలపై వెంగలి నాగరాజు తరగతుల్ని బోధించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆడేపు లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాకాల శంకర్ గౌడ్, ప్రధానో పాధ్యాయులు మోతిలాల్,స్టాఫ్ సెక్రటరీ మల్లారపు పురుషోత్తం,తెలుగు ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్రీనివాసరెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గీతా రచయిత అవార్డు గ్రహీతగా వెంగళ నాగరాజు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అస్తిత్వం సంస్థ ప్రతి ఏటా అందించనున్న రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతల్లో 2024 గాను ఉత్తమ గీతా రచయితగా సిరిసిల్ల జిల్లా మలకపేటకు చెందిన తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు వెంగలి నాగరాజు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 21వ తేదీన హైదరాబాదులోని రవీంద్రభారతిలో సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,సిటీ సివిల్ కోర్టు జి.కళార్చన,తెలంగాణ రాష్ట్ర సచివాలయం న్యాయవాది జి.కృష్ణవేణి,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణల చేతుల మీదుగా అందించనున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు జూకంటి జగన్నాథం మాట్లాడుతూ మలకపేట గ్రామానికి చెందిన వెంగళ నాగరాజు గత 18 సంవత్సరాల నుండి తనదైన శైలిలో జానపద గేయాలు,బాలల పాటలు రాస్తున్నారని ఎక్కువగా జానపద పాటలు రాసి,రికార్డింగ్ జరిగినవి ఎన్నో ఉన్నాయని, సాహిత్య కృషిలో ముందుంటున్నారని,ఈ అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్,తెరవే జిల్లా ప్రధాన కార్యదర్శి వీరగోని చైతన్య గౌడ్,తెరవే కార్య నిర్వాహక కార్యదర్శి పాకాల శంకర్ గౌడ్,మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు టి.వి నారాయణ,జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు వెలగొండ రవి, వెంగళ లక్ష్మణ్,ధర్పల్లి సాయికుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..

**సూర్య వేములవాడ టౌన్**

హిందు హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం వేములవాడ బిజెపి పట్టణ శాఖ పక్షాన శివాజి మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అఖండ భారతావని రక్షణకోసం అక్రమంగా భారత్ లో మొఘల్ సామ్రాజ్యం ఏర్పాటుకోసం హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ హిందూ ధర్మం పై జరుగుతున్న దాడులను వీరోచితంగా పోరాడి హిందూ ధర్మం పుణ ప్రతిష్ట చేసిన ఛత్రపతి శివాజి మహారాజ్ స్ఫూర్తిని భావితరాలకు అందించడమే లక్ష్యంగా ముందుకెలతామని బిజెపి శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,%ాజ% మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమండ్లు , గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్, సగ్గు రాహూల్,అన్నం నర్సయ్య, మమిండ్ల లక్ష్మిరాజం, బిళ్ల కృష్ణ,తేజ గౌడ్,సత్యం,శివ, బిజెపి కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందించిన సిపిఐ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి తో కలిసి లాల్ బావుట చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను ఆదుకోవడం తోపాటు గత ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పవర్లూమ్ పరిశ్రమకు గతంలో మాదిరిగానే యధావిధిగా 50% విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలని, ప్రభుత్వ ఆర్డర్లు సిరిసిల్ల కు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కాపాడాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తికి స్పందించిన ఆది శ్రీనివాస్ ప్రభుత్వానికి సంబంధించిన ఆర్డర్లన్నీ సిరిసిల్ల నుండి ఉత్పత్తి చేయించుకోవడానికి నూతన ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఇక్కడ కార్మికులకు 365 రోజులు పని దొరికే విధంగా చర్యలు చేపడుతున్నామని హామీ



ఇచ్చినట్లు పంతం రవి తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆది శ్రీనివాస్ వెల్లడించారన్నారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాల ఫలితంగా సిరిసిల్లలోని పవర్లుమ్ పరిశ్రమ పూర్తి సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. ఇప్పటికే సిరిసిల్లలో సుమారు 80% పవర్ లూమ్స్ పై ఉత్పత్తి జరగక వాటిపై ఆధారపడిన కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల ఓట్లతో గెలిచి రెండుసార్లు మంత్రిగా వెలగబెట్టిన మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఇక్కడి పవర్లూమ్ సంక్షోభం గురించి మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరమని పంతం రవి దుయ్యబట్టారు. ఈ విషయాన్ని ఇక్కడి కార్మిక వర్గం అంత గమనించాలని,వాస్తవానికి ప్రస్తుత పవర్లుమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి పోవడానికి ప్రధాన కారణం ఇక్కడి నుండి ప్రాతినిధ్య వహించిన కేటీఆర్ నిర్ణయాలేనని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ కు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆది శ్రీనివాసును కోరామన్నారు. సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణమైన కేటీఆర్ సిరిసిల్ల కార్మిక వర్గాన్ని క్షమాపణలు అడగాలని ఈ సందర్భంగా పంతం రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి క దారి రాములు,ఏఐటి యుసి అధ్యక్షులు అజ వేణు, మీసం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలను పరిష్కారం చేస్తా

## - రాష్ట్ర బీసి సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య బోయినపల్లి**

ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం సిఎం రేవంత్ రెడ్డి తో పలు మార్లు చర్చించామని నిర్వాసితుల సమస్యల పరిష్కారం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బోయినిపల్లి మండలం నీలోజిపల్లిలో ఛత్రపతి శివాజీ, మహాత్మాగాంధీ విగ్రహాలను విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశం లో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిడ్ మానేర్ ముంపు గ్రామాల సమస్యలపై ఇప్పటికే తనతో పాటు విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణలు సీఎం రేవంత్ రెడ్డి తో పలుమార్లు చర్చలు జరిపాం అని అన్నారు. పదేండ్ల పాటు మీరు చేసిన పోరాటానికి మేం అండగా వున్నాం ఆని మీ సమస్యలు తీర్చే బాధ్యత మాది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారం లో వుంది. అందులో మీతో పోరాటం చేసిన మేం భాగస్వామ్యులు గా వున్నాం ఆని అన్నారు. మాపై విశ్వాసం ఉంచండి. మీ పని ఐనా మాదే బాధ్యత, కాకున్నా మాదే బాధ్యత అని పేర్కొన్నా రు. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలు, ఉపాధి అవ కాశాలపై చర్చలు జరుపు తున్నాం. అని ప్రభుత్వం ఏర్పడి 70 రోజులే అయ్యింది. ఎవరు ఏం మాట్లాడిన పట్టించుకో కండి. ప్రజలకు ఇప్పుడే స్వేచ్ఛ వచ్చింది. ఏ సమస్య పైన సరే ఎక్కడైనా ఫిర్యాదు చేసే స్వేచ్ఛ లభించిందనీ తెలిపారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు అమలు చేసాం, మిగతావి త్వర లోనే అమలు చేస్తాం. సమ్మక్క జాతరకు సుమారు 6 వేల బస్సులు తరలించ డంతో బస్సుల కొరత వస్తుంది. ఈ నెల 25 తర్వాత సమస్య ఉండ దు. హామీలు అమలు చేద్దామంటే రాష్ట్ర ఖజానా ఖాళీగా వుంది. ఐనా అమలు చేస్తున్నాం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి డబుల్ ఇంజన్ సర్కార్ తేవాలి. అప్పుడే రాష్ట్ర సర్కారకు తొడ్పాటు అందుతుందనీ అన్నారు. ప్రస్తుత ఎంపీ కి, గతంలో వున్న ఎంపీ కి తాను ఎంపీ గా వున్నప్పుడు చేసిన అభివృద్ధి పై వాళ్ళు చేసిన అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ చేశారు. శివాజీ విగ్రహం, గాంధీ విగ్రహం వద్ద ఎవరి హయాంలో ఎన్ని నిధులు వచ్చాయో చర్చకు సిద్ధమా అని ప్రతి పక్షానికి సవాల్ విసిరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ గత ప్రభుత్వం నిర్వాసితులకు అయిదు లక్షలు ఇస్తా అని మాటతప్పిందని పాద యాత్ర చేసిన క్రమంలో మనం మాట ఇచ్చామని ఇందిర మ్మ పథకం లో అయిదు లక్షలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళమని అన్నారు. కుల గణనతో అన్ని రంగాల వారికి మేలు



జరుగుతుందని రాబోయే రోజుల్లో సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు బడి ఉందని అన్నారు. అసెంబ్లీ లో కులగణన తీర్మానం చేసి భారత దేశం లోనే గర్వకారణం అని అన్నారు. చత్రపతి గాంధీజీ విగ్రహావిష్కరణకు వచ్చిన పొన్నం ప్రభాకర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా బి సి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, తహశీల్దార్ పుష్పాలత, ఎంపీడీవో జయశీల లు పూల బొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ జిల్లా అధ్యక్షు లు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు భీమ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నాగుల వంశీ ,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్,తదితరులు ఉన్నారు.

# రాజన్న సన్నిధిలో పోటెత్తిన భక్తులు

**సూర్య వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం దర్శనానికి పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకు నేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఏడు గంటల సమయం పట్టింది. ప్రాంగణం లోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

# వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు చత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకలను పునస్కరించుకొని జయవరం, అయ్యోరు పల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరు అని అన్నారు. యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరగని యోధుడు అని కొనియాడారు. స్వరాజ్య కాంక్షను రగిలించి చరిత్ర పుటల్లో సువర్ణాధ్యాయంగా నిలిచిన యోధుడు అన్నారు. భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడని ,భారత వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ ను నేటి యువతరం యువకులు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 02**



మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సంఘటనలు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున ప్రజావాణి అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే వార్షిక పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 కేంద్రాలలో 11,365 మంది విద్యార్థులు పరీక్షా హాజరు కానున్నారని, 435 పాఠశాలలోని 5602 బాలురు, 5763 బాలికలు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 67 డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు, 6 గురు అదనపు డిపార్ట్ మెంటల్ అధికారులు, 4 గురు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 22 మంది వాహన ఇంచార్జ్‌లు, కస్టోడియన్లు, 702 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 67 కేంద్రాలలో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు 4 గురు డిప్యూటి తహశీల్దార్లను డిప్యూట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫలో అంతరాయం కలుగాకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే బస్సుల సమయాలను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవాబు పాత్రలను పార్శిల్ చేయడానికి పోస్టల్ అధికారులు సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు పరీక్షల సందర్భంలో ఎలాంటి భయాందోళనలు, ఒత్తిడులకు లోనవకుండా పాఠశాల యాజమాన్యాలు, అధికారులు వారి పర్యటన సందర్భంలో వివరించాలని తెలిపారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి పర్యటన సందర్భంలో పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాలని మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి రెండు చుక్కలు..

## - మార్చి 3 నుండి 5 వరకు పల్స్ పోలియో

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

చుక్కల

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మార్చి 3 నుండి 5 వరకు జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతీ చిన్నారికి రెండు చుక్కల పోలియో మందును వేయడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారు లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో డ్రాప్స్ 0 నుండి 5 సంవత్సరాల చిన్నారు లకు తప్పనిసరిగా వేయాలని అన్నారు. 3 వ తేదిన బూత్ స్థాయిలో వేయడం జరుగుతుందని, 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 0-5 వయస్సు గల చిన్నరులు 91,234 మంది ఉన్నారని, వారందరికి ఏ ఒక్కరు తప్పిపోకుండా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని అన్నారు. ఇందుకు గాను గ్రామీణ ప్రాంతంలో 432, పట్టణ ప్రాంతంలో 75 బూత్ లను, గ్రామీణ ప్రాంతంలో మొబైల్ టీం లు 17, పట్టణ ప్రాంతంలో 5 మొబైల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, పోలియో చుక్కలు వేసేందుకు 4 గురు చొప్పున 2,028 మందిని బూత్ స్థాయి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 210 హై రిస్క్ ప్రాంతా లలో 1906 మంది చిన్నారులను గుర్తించడం జరిగిం దని తెలిపారు. 3 వ తేదీన జరిగే బూత్ స్థాయి పోలియో చుక్కలు ఉదయం



కార్యక్రమం నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పాఠశాల విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, రెండు రోజుల ముందు నుండి గ్రామాలలో టాం-టాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన బ్యానర్లు, ప్రచార సామగ్రిని ఏర్పాటు చేయాలని అన్నా రు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయి ంచే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మార్చి 1 నుండి 5 వ తేదీ వరకు విద్యుత్ సరఫలో అంతరా యం కలుగకుండా ముం దస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ల పరిధిలో ఏర్పాటు చేస్తున్న బూత్‌లు ఇంటింటి పోలియో చుక్కల కార్యక్ర మంలో పాల్గొని వంద శాతం జరిగే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ప్రయాణ సమయంలో ఉన్న చిన్నారులకు ఆయా బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ లలో పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్టీసి డిపో మేనేజర్లను ఆదేశించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ స్వచ్ఛంధ సంస్థలు సహకారం అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగున్నర దశబ్దాలు గడిచిన రాజకీయ దాహం తీరడం లేదా

## - మీ స్థాయికి చిల్లర రాజకీయాలు తగవు- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై బోగ శ్రావణి ప్రవీణ్ ఫైర్

**సూర్య జగిత్యాల టౌన్**

నాలుగున్నర దశబ్దాల రాజకీయ జీవితం గడిచిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రాజకీయ దాహం తీరకపోవడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని కమల నిలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఎంపీగా పోటీ చేస్తున్న సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే ఒకరిని గెలిపించడానికి బిసి ఆడ బిడ్డను ఓడించిన జీవన్ రెడ్డి, మళ్ళీ మరో బిసి బిడ్డను ఓడించేందుకు కంకణం కట్టుకున్నరా అని ప్రశ్నించారు. సుధీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్న జీవన్ రెడ్డి అర్వింద్ తో అభివృద్ధిలో పోటీ పడాలి, వ్యక్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప, మా పార్టీలో సస్పెండ్ అయిన వారితో దిష్టి బొమ్మ దహనం చేయించడం, కరపత్రాలు పంచడం, మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టవద్దని మీ కుటుంబీకులు అండగా నిలవడం సరికాదన్నారు. దశబ్దాల రాజకీయ జీవితం లో అనేక పదవులు అనుభవించిన మీరు యావర్



రోడ్ విస్తరణ ఎందుకు చేయలేదు? మ్యాంగో మార్కెట్ దుస్థితికి కారకులు ఎవరు? పసుపు, చేరుకు రైతులకు చేసింది ఏంటో చిత్తశుద్ధితో గమనించాలని హితవు పలికారు. మీరు గెలవడం కోసం, మీ కొడుకు వయసున్న అర్వింద్ అన్నకు టికెట్ రాకుండా చేయడం మీ కుటిల బుద్ధికి నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. అర్వింద్ కు అహంకారం అంటూ ప్రచారం చేస్తున్నారని ఎక్కడ అర్వింద్ అహంకారం కనిపించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వంగి నమస్కారం పెట్టడంలో కనిపించిందా, పసుపు బోర్డు ప్రకటన, గేజిట్ లో కనిపించిందా, చిన్న పిల్లల శస్త్ర చికిత్సల్లో కనిపించిందా? లేకపోతే కార్యకర్తలకు అండగా నిలవడం లో అర్వింద్ అన్న అహంకారం కనిపించిందా అనేది జీవన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద స్థాయిలో ఉన్న మీరు, మీ కుటుంబ సభ్యులు అర్వింద్ కళ్లద్దాల గురించి మాట్లాడ్డం విడ్డురంగా ఉందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ప్రపంచ దేశాల్లో మోదీ మానియా కొనసాగుతుందని, ఎంపీగా పోటీ చేసి మీరు చేసేది ఏముందని ప్రశ్నించారు. మీ స్థాయి కి ఇలాంటి చిల్లర రాజకీయాలు తగవని, ఎమ్మెల్సీ గానే కొనసాగుతూ ప్రజా సేవలో ఉండండి తప్ప, బిసి బిడ్డను ఒడించేందుకు చిల్లర, కుటిల రాజకీయా కుట్రలు చేయవద్దని జీవన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణ హరి, జిల్లా కోశాధికారి సుంకట దశరథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి, అర్బన్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముద రాజు, సిరికొండ రాజన్న,పవన్ సింగ్, మమత, మల్లీశ్వరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేద మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు మార్చి 20 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసి మార్చి 30 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం లో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు. తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు పేద మైనార్టీస్ విద్యార్థులు విదేశీ యూనివర్సిటీ లలో చదువుటకు, ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2023 ఆగస్టు 1 నుండి 2023 డిసెంబర్ 31 వరకు విదేశీ యూనివర్సిటీ లలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం మంజూరు కొరకై ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయము 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని, %ఇషఇఫ్.వశ్రీఖఅ–స్త్రుఖఅఖవజుఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% లో మార్చి 20 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొని సంబందిత సర్టిఫికెట్స్ మూడు జతల జిరాక్స్ ప్రతులతో మార్చి 30వ తేది సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగాచత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**



మనిషి మనిషిగా బ్రతికే సమాజం కావాలని ఒకరిని హింసించే హక్కు ఇంకొకరికి లేదు అని మనుషులంతా సమానమే అంటూ సబ్బండ వర్గాల పక్షాన నిలబడి మతముసుగులో కులం ముసుగులో అణచివేతకు పాల్పడుతున్నదుర్మార్గులపై యుద్ధం చేసి సామాన్యులకు అండగా నిలిచిన మహావీరుడు చత్రపతి శివాజీ అంటూ వక్తలు కొనియాడారు.సోమవారం పట్టణంలోని శ్రీ ప్రభాకర్ గ్రంథాలయం కోరుట్ల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఆయన సైన్యంలో 30% మంది మైనార్టీలను అంగరక్షకులు ఉన్నారని వివరించారు, దుర్మార్గమైన వ్యవస్థను రద్దు చేసిన స్త్రీల పక్షాతి చత్రపతి శివాజీ అని కొనియాడారు, బ్రాహ్మణీయ శక్తులు దేశములవాసి చత్రపతి శివాజీకి రాజము ఏలే అర్హత లేదన్నారు, కరువు కాటకాలు సంభవించినప్పుడు పనులను రద్దు చేసిన గొప్ప మానతవాది శివాజీ అని అన్నారు, శివాజీ శూద్రుని కారణంగా రాజ్యపట్టాభిషేకానికి నిరాకరించిన మరాఠీ బ్రాహ్మణ పురోహితులు కాశి నుండి వచ్చిన గగాబట్ పండితుడు తన కాలి బొటనవేలుతో శివాజీ తిలకం దిద్ది న అవమన పరిచిన చరిత్ర మర్చిపోదు, రైతులకు వ్యవసాయ పనిముట్లు రుణాలను అందజేసి వడ్డీ లేకుండా నాలుగు సంవత్సరాలలో రుణాలు కట్టెల సంస్కరణలు చేసి రైతులకు భరోసానిచ్చిన తిరుపతి శివాజీ, శివాజీకి ఖడ్గాన్ని భవాని మాత ఇచ్చిందని తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడదాం. అది పోర్చుగీస్ వారిది దానిపై పోర్చుగీస్ లిపి ఉంది. శివాజీ నేటి యువతకి ఆదర్శమని అతని సేవలు కొనిఆడారు.ఈ సమావేశంలో చెన్న విశ్వనాథం, రాస భూమయ్య ,సుతారి రాములు ,రామకృష్ణ, శ్రీహరి, పేట భాస్కర్ ,పసుల కృష్ణ, భూపెల్లి నాగేష్, ప్రేమ్ సాగర్, రాంబాబు, సమీర్ ,వంశీకృష్ణ, రమేష్ ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూరు గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడు కలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ అఖండ భారతావనికి చక్రవర్తి అని రాజులందరూ కలిసి ఛత్రపతి బిరుదును అందిస్తూ శివాజీ కి పట్టాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. తన తల్లి మొదటి గురువుగా రామాయణ ,మహా భారత ఇతిహాసాలతో పాటు యుద్ధ కలలో నైపుణ్యం నేర్పించి మహిళకు, హిందూ యువకులకు ,దేవాలయాలకు రక్షణ గా ఉండాలని కోరిందని అన్నారు. ఇలా తల్లి మాటలకు ప్రభావితమై 17 ఎండ్లకే కత్తి పట్టి యుద్ధాన్ని చేసిన ధీరుడు శివాజీ , పరాయి దేశం నుంచి వచ్చిన మొగలులు , ఔరంగ జేబు లాంటి వారు భారత దేశాన్ని ముస్లిం దేశంగా మార్చాలని గుళ్ళు గోపురాలు కూల్చి వేస్తూ, కనిపించిన ప్రతి మహిళలను చెరబడుతు హిందువులను బెదిరిస్తూ ముస్లీం మతంలోకి మారుస్తున్న రోజులలో నేనున్నా అంటూ భవాని మాత అనుగ్రహం తో కత్తిపట్టి మొత్తంగా 127 యుద్ధాలు చేసి పరాయి దేశస్తులను తరిమికొట్టి హిందూ స్వరాజ్యాన్ని పునర్నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడుపు కృష్ణమాచారి, కారుపాకల నాగరాజు, కల్వల తిరుపతి గౌడ్, మిట్టపల్లి నరేష్, అబ్బోజు పవన్, గజ్జెల శ్రీకాంత్, సతీష్, సామల వెంకటేష్, గైనీ దివిన్, కలవెన అక్షయ్,నరహరి సతీష్, బొల్లి సాయి కుమార్,కల్వల శ్రావణ్, మొండి, కలవెన రవి, దీపక్,నవీన్,నరేష్ ,మహేష్,రవి, అజయ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం అత్యున్నత్తమైన దానం.....

## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మనిషి తన జీవితంలో చేసే అన్ని దానాల కంటే అవయవదానం అత్యున్నత్తమైన దానమని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన అవయవ దాన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవజన్మ కు అవయవ దానం మహా అవకాశమని, నేత్రదానంతో అంధుల్లో వెలుగులు, అవయవ దానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహదానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడవచ్చునని,ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ పిలుపునిచ్చారు. చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. అనంతరం అతిథులు అవయవ దానంపై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, పాల్గొన్న వారిచే అవయవదానం చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహా దారులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాథ్, ద్వారకా ఫౌండేషన్ అధినేత అనిల్, సభ్యుడు శాంసంగ్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజి జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో గ్రామ యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం జువ్వాడి కృష్ణా రావు మాట్లాడుతూ ఛత్రపతి శివాజి ఆశయ సాధనకు ప్రతి ఒక్క యువత కృషి చేసి ,ఆయన అడుగు జాడల్లో నడవాలని అన్నారు.అనంతరం విగ్రహ దాత బద్దం తిరుపతి రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు సోమవారం రేకుర్తి లోని శుభం గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీ ముద్దసాని రమేష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఉన్నత విద్యల పైన దిశా నిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తుందని, ప్రతి సంవత్సరంలో ఎందరో శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు ఎంపికవడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి ప్రిన్సిపాల్స్ డా ఎల్ శ్రీనివాస్, డా వి స్వర్ణలత వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# అందరికీ ఆదర్శం' ఖాన్' కుటుంబం

## -ఎడ్లబండ్ల లో కుటుంబం ఊరేగింపు. -ఆటపాటలతో ఆనందాలు ఆస్వాదించారు.

## -ఒకే చోట కుటుంబ సభ్యులు కలిసి వనభోజనాలు చేసిన తీరు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



అందరికీ ఆదర్శంగా నిలిచిన కుటుంబం... కుటుంబంలోని 150 మంది ఒకే చోట కలిసి ఆటపాటలతో అలరించారు.....గుండారం గ్రామం నుండి ఎడ్లబండ్లతో భారీ కాన్వాయ్ ఊరేగింపు... రామగిరి మండలం లొంక కేసారం శివార్లలోని వారి సొంత భూముల్లో డీజే డ్యాన్స్ మధ్య ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. వివరాలకు వెళ్తే కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన స్వర్గీయ మురాద్ కుటుంబ సభ్యులు సుమారు 150 పైచిలుకు వనభోజనాలకు వెళ్లారు. గుండారం గ్రామంలో ఎడ్లబండ్లలో డీజే చప్పుళ్ల మధ్య గుండారం గ్రామం లో ఊరేగింపు మొదలై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్దకు చేరుకుంది. అనంతరం రామగిరి మండలంలోని లొంక కేసారం శివారులో గల వారి భూముల్లో టెంట్లు వేయించి అక్కడ టగ్ ఆఫ్ వార్ క్విజ్ పోటీలు కుర్చీ పోటీలు నిర్వహించారు. అలాగే వారి కుటుంబ సభ్యుల్లో సభ్యుడైన పోలీస్ శాఖ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ అన్వర్ ఆలపించిన పాటలతో అలరించారు. డీజే వద్ద రిటైర్డ్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఖాన్ అహద్ అన్వర్ సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ హైదరాబాద్ మతిన్ షాబాజ్ ఖాన్ అబ్దుల్ ఖాదర్ గోదావరిఖని వాజిద్ అదవి శ్రీరాంపూర్ వాజిద్ అల్ఫాన్ ఖాన్ సాజన్ అయాన్ అఘ తదితరులు తమ తమ డాన్సులతో అలరించారు. కాగా ఈ వేడుకలను మనుమలు అఫ్జల్ ఖాన్ సర్వర్ సులేమాన్ ఖాన్ జావీద్ ఖాన్ ముజాహిద్ ఖాన్ ఇజాజ్ ఖాన్ షాబాజ్ ఖాన్ మతీన్ ఖాన్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అలాగే అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు క్విజ్ నిర్వహించి బహుమతులను సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులైన పెద్ద లు ఎండి గని ఆస్మా బేగం ఖమర్ పాషా మునీర్ షమీం భాష తోపాటు జబ్బార్ ఖాన్ సాజిద నస్రిన్ లను వారి కుటుంబంలోని కుమారులు కోడండ్లు కూతుళ్లు అల్లుళ్లు ఘనంగా సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంతా కలిసి వనభోజనాలను చేశారు. కాగా వారి ఊరేగింపును ప్రజలంతా చూసి హర్షం వ్యక్తం చేశారు. కాగా ఓపెన్ టాప్ జీపులో వారి కుటుంబంలో సభ్యుడైన జబ్బర్ ఖాన్ తోపాటు పలువురు బయలుదేరి వెళ్లారు. ఈ వేడుకల్లో అబ్దుల్లా ఖాన్, అలీ మొహమ్మద్ నబి ,ఇంతియాజ్, సోహెల్, ఇర్షాద్ ,ఫైజ్ అక్రమ్, రనీస్, షాహేద్, అజీబ్, సాజన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**సూర్య- కోరుట్ల**



హిందూ హృదయ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, వారితో పాటు బీజేపీ ,బూత్ అధ్యక్షులు శిరీష్ రాము ,సాయి ,సుధాకర్, అన్వేష్ ,రాజేష్ ,శ్రీదర్ , కోరుట్ల మండలం బిసి సెల్ అధ్యక్షుడు ముక్కెరలింబాద్రి ,స్వామి, రాము ,లక్ష్మణ్, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



ఎంపీ ధర్మపురి అరవింద్ పై అసత్య ఆరోపణలు చేస్తూ పేపర్ కరపత్రాన్ని విడుదల చేయడం పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకమని, ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఒక్క అవినీతి ఆరోపణలు లేకుండా రాజనీతితో గత ఐదు సంవత్సరాలలో నిజామాబాద్ పార్లమెంటులో అభివృద్ధికి మారుపేరు అరవింద్ అని, రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు, కార్యకర్తల సంక్షేమ నిధి ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వందల మంది పసిపిల్లలకు ప్రాణదాత అని, ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ యాదగిరి బాబు, బిజెపి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, రుద్ర శ్రీనివాస్, మండల, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, బింగి వెంకటేష్, కొమ్ముల రాజుపాల్, పంచరి విజయ్, బాయ్ లింగారెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కోరుట్ల పట్టణ కౌన్సిలర్ మాడవీన్ నరేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, జిల్లా ధనుంజయ్, కస్తూరి లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్లపల్లి సాగర్, ఓం ప్రకాష్, ఉరుమాండ్ల బ్రహ్మం, కంటము ఉదయ్, ఆంజనేయులు, లక్ష్మణ్, డబ్బా రమేష్, దమ్మ సంతోష్, గుగ్గిల అశోక్, న్యాధం సత్యనారాయణ, గోనె రాజారం, పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ గా గుమ్మడి విజయ్ ఎన్నిక

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాగి నేడు గ్రామంలో ని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయ అభి వృద్ధి, ఉత్సవ కమిటీ చైర్మన్గా గ్రామస్తులు గుమ్మడి విజయ్ని ఏకగ్రీవంగ ఎన్ను కున్నారు. వచ్చే నెల 8 తారీకు శ్రీ నాగలింగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవం ఘనంగా నిర్వహించాలని, భక్తి పాటలతో భజన కార్యక్రమాన్ని కనుల విందుగా జరపాలని మాజీ చైర్మన్ పోతురాజుల భూమయ్య కమిటీ సభ్యులు కోరారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగపురి లీలావతి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ నేరెళ్ల లక్ష్మణ్, పడాల సత్యనారాయణ, పడాల తిరుపతి, బత్తిని శంకర్, పడాల రామ లక్ష్మణ్, పడాల జగన్నాథం, సంపత్, నేరెళ్ల శ్రీనివాస్, చింతపండు శ్రీనివాస్ అధిక సంఖ్యలో యువకులు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు ఆరేపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చత్రపతి శివాజీని అఖండ భారతావనికి చక్రవర్తని రాజులందరూ కలిసి ఛత్రపతి బిరుదును అందిస్తూ శివాజీ కి పట్టాభిషేకం చేయడం జరిగిందన్నారు.తన తల్లి మొదటి గురువుగా రామాయణ ,మహా భారత ఇతిహాసాలతో పాటు యుద్ధ కలలో నైపుణ్యం నేర్పించి మహిళలకు, హిందూ యువకులకు ,దేవాలయాలకు రక్షణ గా ఉండాలని కోరారు.తల్లి మాటలకు ప్రభావితమై 17 ఎండ్లకే కత్తి పట్టి యుద్దాన్ని చేసిన ధీరుడు శివాజీ అన్నారు. పరాయి దేశం నుంచి వచ్చిన మొగలులు , ఔరంగ జేబు లాంటి వారు భారత దేశాన్ని ముస్లిం దేశంగా మార్చాలని గుళ్ళు గోపురాలు కూల్చి వేస్తూ, కనిపించిన ప్రతి మహిళలను చెరబడుతు హిందువులను బెదిరిస్తూ ముస్లీం మతంలోకి మారుస్తున్న రోజులలో నేనున్నా అంటూ భవాని మాత అనుగ్రహం తో కత్తిపట్టి మొత్తంగా 127 యుద్దాలు చేసి పరాయి దేశస్తులను తరిమికొట్టి హిందూ స్వరాజ్యాన్ని పునర్నిర్మించిన ఘనత శివాజీకే దక్కిందని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రావి సదానందం, మాజీ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ గరిడే అశోక్ పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం ముత్తారం మండలం కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం జి త్రినేత్ర 9వ తరగతి జడ్పీహెచ్ఎస్ పోతారం, ద్వితీయ స్థానం పి హర్షిని కే.జీ.వి.బి. ముత్తారం గెలుపొందగా ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేసిన ఎంఎన్ఓ ఓదెలు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెచ్ఎం లక్ష్మణ్, బద్రి శ్రీనివాస్, జి దేవేందర్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాధిక, సత్యనారాయణ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రాధాన్యతని ఇవ్వాలని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## భూ వివాదంలో దాడికి పాల్పడ్డ ఇరు వర్గాలపై కేసులు నమోదు

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం భూ వివాదంలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డ ఘటనలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు జమ్మికుంట పోలీసులు తెలిపారు. భూ వివాదంలో బండి మహేశ్వరి, బండి నరేష్, బండిరాజు, బండి కొమురయ్య, బండి స్వరూప అనువారు భూమి విషయంలో ఒకరిపై ఒకరు కత్తితో, కట్టెలతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కొట్టుకోగా ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ డిజిటలైజేషన్ పై సమీక్షా సమావేశం

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ లో గల వివిధ రికార్డులను డిజిటలైజేషన్ చేయుట కొరకు ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో సోమవారము జియం కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏరియాలోని వివిధ గనుల, విభాగాల పర్సనల్ అధికారులు, గనుల సంక్షేమాధికారులు, సంబంధిత క్లరికల్ సిబ్బందితో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పర్సనల్ ఫైల్ లో గల వివిధ రికార్డులను డిజిటలైజేషన్ చేయుట కొరకు తగిన ప్రణాళికలను రూపొందించుకొని ఇచ్చిన గడువులోపు పూర్తి చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో భాగంగా డిజిటలైజేషన్ పై డెమో సెషన్ ఏర్పాటు చేసి డాక్యుమెంట్ స్కానింగ్ లో అనుసరించాల్సిన విధానాన్ని తెలియజేశారు. తదుపరి దీనికి సంబంధించి అధికారులు, సిబ్బందికి ఉన్నటువంటి సందేహాలపై వివరణను ఇచ్చారు. ఈ సమావేశంలో డివై పీ.ఎం.లు గుర్రం శ్రీహరి, హరీష్, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పర్సనల్ విభాగం క్లర్క్ చిరంజీవిలతో పాటు వివిధ గనుల, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్పిటాలిటి రంగంలో ఉద్యోగాలకై అర్హత గల అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జపాన్ లో హాస్పిటాలిటి రంగంలో పనిచేసేందుకు హెూటల్ మేనేజ్మెంట్ సిబ్బందికి శిక్షణ, ఉద్యోగాలకై అర్హత గల అభ్యర్థులకు ఫిబ్రవరి 20న జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్ లో రెండవ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం తెలిపారు. జపాన్ లో హాస్పిటాలిటీ రంగానికి అధిక డిమాండ్ ఉన్నదని, ఈ ఉద్యోగాలకు నెలకు లక్ష నుండి లక్షన్నర ఆకర్షణీయ జీతం ప్యాకేజీ లభిస్తుందని, జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలపై శిక్షణను అభ్యర్థులు ఎంపిక అయిన తరువాత అందించబడతాయని తెలిపారు.
ఇట్టి ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తప్పనిసరిగా హెూటల్ మేనేజ్మెంట్ లో డిప్లమో లేదా డిగ్రీని కలిగి ఉండాలని, హెూటల్ పరిశ్రమలో అనుభవం కలిగి, వయస్సు 20 నుండి 27 మధ్యలో ఉండాలని తెలిపారు.
టామ్ కామ్ హాస్పిటాలిటి అభ్యర్థుల కోసం స్క్రీనింగ్ ప్రక్రియను నిర్వహించి మొదటి బ్యాచ్ శిక్షణను ఫిబ్రవరి 20 నుంచి జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ శంషాబాద్ లో ప్రారంభిస్తుందని, రెండో బ్యాచ్ అభ్యర్థుల ఎంపిక కోసం ఫిబ్రవరి 20న జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ లో మరో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని, నమోదు చేసుకునేందుకు టామ్ కామ్ హెచ్.ఆర్. మేనేజర్ సెల్ నంబర్ 8125251408 నందు సంప్రదించాలని లేదా www.tomcom.telanana.gov.in వెబ్ సైట్ సందర్శించాలని తెలిపారు.

## సింగిడి సిత్రాలు యూట్యూబ్ ఛానల్ మరియు జీవీఆర్ సేన అధ్వర్యంలో కోలాటం పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగిడి సిత్రాలు యూట్యూబ్ ఛానల్ అధ్వర్యంలో జివిఆర్ సేన మరియు లైన్స్ క్లబ్ సెంటినరికాలనీ సహకారంతో మార్చి-08 న ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని తేదీ 03-03-2024 రోజున కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కోలాటం పోటీలు నిర్వహించడం జరుగుతుందని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు ఈ నెల 25వ తేదీ లోపు టీమ్ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరియు మహిళ కోలాట కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కోరారు. మరిన్ని వివరాలకు ఆర్గనైజర్ డా. శరణ్య మారుతి -9014255745 సంప్రదించాలని కోరారు.

# సమ్మక్క జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి..

## - అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమ్మక్క జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు. రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపద్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి ఆర్.ఎఫ్.సి.ఎల్. జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు . ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి



చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట్ డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. పుణ్యస్నానాలు చేసే వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు దేవాదాయ శాఖ వారు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారులు , కార్యాలయ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ పై ప్రతిపక్షా నేతల కుట్రలు మానుకోవాలి

**సూర్య, మెట్ పల్లి టౌన్**

రాజకీయ లబ్ధి కొరకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై ప్రతిపక్ష నేతల కుట్రలతో కొందరు చేస్తున్న ప్రచారాలు మానుకోవాలి అని బిజెపి సీనియర్ లీడర్ డాక్టర్ చిట్నేని రఘు శనివారం పత్రిక విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాలు, క్రమశిక్షణకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలి అని క్రమశిక్షణ రాహిత్యానికి ఎటువంటి చోటు కల్పించకూడదు అని కార్యకర్తలను కోరారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. మరోవైపు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ బలమైన శక్తిగా తయారైనది అన్నారు. జగిత్యాల జిల్లా, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ అరవింద్ నేతృత్వంలో బిజెపి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగింది అని కొనియాడారు. అరవింద్ పై ప్రతిపక్ష నేతల కుట్రల వల్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ అసత్య ప్రచారాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు దీటుగా ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. ఎంపీ అరవింద్ ను గానీ, బిజెపి పార్టీని గానీ బలహీనపరచడానికి అసత్యపు ప్రచారాలకు పాల్పడితే మరింత బలపడడం ఖాయం అని అన్నారు. పార్టీ అధిష్టానం ఏది నిర్ణయించిన పార్టీ నిర్ణయాలకు ప్రతీ కార్యకర్త కట్టుబడి ఉంటాడనీ. ఎంపీ అరవింద్ రాజకీయ చతురత వల్లనే గతంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగురవేసిన విషయం తెలిసిందే, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సైతం మరో మారు బిజెపి సత్తాను చాటి కాషాయ రెపరెపలు చూపిస్తాం అని ఇప్పటికైనా ఎంపీ అరవింద్ పై ప్రతిపక్ష నేతలు దుష్ప్రచారాలు మానుకోవాలి అని హెచ్చరించారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

### -డైరెక్టర్(ఆపరేషన్స్&b) ఎన్. వి.కే. శ్రీనివాస్

**సూర్య సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ (ఆపరేషన్స్& పా) ఎన్. వి.కే. శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఏ. ఎల్. పి మరియు ఓ .సి.పీ -2 ఉపరితల గనులను సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఓ.సి.పీ -2 హై వాల్ ఏరియా వద్ద నుండి 3వ సీమ్ ఏ.ఎల్.పీ నడిపే పీ. ఈ -2,పీ.ఈ -3 పనులను పరిశీలించారు. ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా తగిన చర్యలు చేపట్టి, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తగిన చర్యలను, ప్రణాళికలను రూపొందించుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. అలాగే ఓ.సి.పి-2 ఉపరితల గని కి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర రావు,ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్.వెంకట రమణ, ఇంఛార్జి పీ. ఓ. ఒ.సి-2 జీ.రఘుపతి, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.నాగరాజు, ఎస్.ఓ.ఎం కే.జనార్థన్ లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు బాలకృష్ణ లాబరేటరీ ల్యాబ్ టెక్నీషియన్ రాంపల్లి బాలరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వందమందికి పైగా విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. అలాగే బాలకృష్ణ ల్యాబ్ రేటరీ నందు చేనేత పద్మ సమైక్య సహాయ సహకారాలతో ప్రతి టెస్ట్ పైన విద్యార్థిని, విద్యార్థులకు పది శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా మాత జాతర మహోత్సవం

### - హాజరైన అఖిలపక్షం నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు గట్టుపైన కొలువైన శ్రీ గంగా మాత ఆలయంలో గంగామాత జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్,చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో గంగాదేవి సహిత పరమేశ్వర కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య,మేళ తాళాల నడుమ కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. ఇట్టి కళ్యాణ జాతర మహోత్సవానికి అఖిలపక్షం నాయకులైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గంగ మాత దేవాలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణం, జాతర మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, జడ్పిటిసి అశ్విని జాదవ్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు, మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు దేవుని నారాయణ,భూమయ్య, రవీందర్, ధర్మపురి, లక్ష్మీనారాయణ, రాములు, రమేష్,రాజేష్,భూమేష్,ఐదు వాడకట్ల పెద్దమనుషులు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**సూర్య మల్లాపూర్**



మండల వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని కొత్తదామారజ్ పల్లి గ్రామంలో శివాజీ కమిటీ సభ్యులు వేడుకలు నిర్వహించి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ ఘనతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జరపు సంతోష్, శ్రీధర్, శ్రీనివాస్, నవీన్, నారాయణ, రాంచందర్, దినేష్, సాగర్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ గంగారాం, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో బయాలజీ పుస్తకాన్ని ఆవిష్కరించిన చెట్పల్లి స్వప్న, మస్రత్ బుతోల్.

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న చెట్పల్లి స్వప్న, ఫుడ్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న మష్రత్ బుతోల్ లు "ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ – మైక్రోబియల్ ఇన్ఫ్లుయెన్సెస్ ఆన్ ఫుడ్ " అనే పుస్తకాన్ని సంయుక్తంగా రచించి శనివారం రోజున హైదరాబాద్ వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్ల చేతుల మీదుగా ప్రశాస్ పబ్లికేషన్స్ ముంబాయి వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకం బిఎస్సి మైక్రో బయాలజీ, బీఎస్సీ మరియు ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని ప్రొఫెసర్లు వ్యాఖ్యానించారు. ఈ ఆవిష్కరణ పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత, వివిధ విభాగాధిపతులు, జగిత్యాల జిల్లా పోపా సభ్యులు, ప్రొఫెసర్ దిలీప్ జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, కొక్కుల రాజేష్, చెట్పల్లి సుధాకర్, విజ్ఞాన్, డాక్టర్ రవి కుమార్, శ్రీరామ్ సామంత్ పలువురు అభినందించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం నిలోజ్ పల్లి గ్రామం లో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం వేములవాడ శాసన సభ్యులుఆది శ్రీనివాస్ లకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి, సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని అలాగే హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,50 సంవత్సరాలు నిండిన హమాలి కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో సిఐటియు మరియు కార్మికుల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, నీలోజిపల్లి, కొదురుపాక గ్రామాల హమాలీ సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శంకర్,కుడుదల అంజయ్య , అనుమల రవి, ఆవుల రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై బాధ్యతలు స్వీకారణ.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట నూతన ఎస్సై గా కే. ప్రశాంత్ రెడ్డి బాధ్యతలను సోమవారం స్వీకరించారు.ఇక్కడ పని చేసిన ఎస్సై సుధాకర్ తంగళ్లపెల్లి కి బదిలీ కాగా,కే.ప్రశాంత్ రెడ్డి తంగళ్లపల్లి నుండి ఇల్లంతకుంట కు బదిలీ అయ్యాడు. ఆయనకు ఏ ఎస్సై, హెడ్ పోలీస్ కానిస్టేబుళ్ళు శుభాకాంక్షలు తెలిపారు.

## బెస్ట్ టెక్నాలజీ మైన్ ఇన్ అండర్ గ్రౌండ్ కోల్ 2023-2024 కేటగిరీలో అడ్రియాల గనికి బహుమతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల గనికి బెస్ట్ టెక్నాలజీ మైన్ ఇన్ అండర్ గ్రౌండ్ కోల్ (2023-2024) కేటగిరీలో భాగం గా-2024 భువనేశ్వర్ లో జరిగిన సదస్సు లో అడ్రియాల గనికి బహుమతి ప్రదానం చేయటం జరిగింది. ఈ బహుమతిని అడ్రియాల మేనేజర్ ములుకుంట్ల తిరుపతి అందుకోవటం జరిగింది. ఏపీఏ జియం కొప్పుల వెంకటేశ్వర్లు మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసరు కొలిపాక నాగేశ్వర రావు మరియు అడిషనల్ మేనేజర్ శ్రీకాంత్ "డీప్ అండర్ గ్రౌండ్ కోల్ మైనింగ్ లో సమర్థత మరియు భద్రతను పెంచటం,ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కూలింగ్ మరియు ట్యూబ్ బండిల్ గ్యాస్ మానిటరింగ్ సిస్టమ్ లతో కూడిన అడ్రియాల యొక్క కేస్ స్టడీ నీ సమర్పించారు. దీని ఆధారంగా బెస్ట్ టెక్నాలజీ మైన్ ఇన్ అండర్ గ్రౌండ్ కోల్ 2023-2024 కేటగిరీలో భాగంగా భువనేశ్వర్ లో జరిగిన సదస్సు లో అడ్రియాల గనికి బహుమతి ప్రదానం చేయటం జరిగింది.



# ఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి పాఠశాల లో వీడ్కోలు వేడుకలు

**సూర్య మల్యాల**

విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విజయాల పట్ల ఆతృత ప్రదర్శించాలని సమాజానికి చేయూత నివ్వాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్యాల ఎక్స్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ ఎం ఎస్ వి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులలు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని అవలంబించుకోవాలని మరియు సృజనాత్మకంగా ఉండాలని తెలుపుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయులు చూపెట్టిన మార్గాలను అనుసరించుతూ నూతన ఒరవడికి కృషి చేయాలని కోరారు నేడు ఉపాధ్యాయ ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని మరియు ఇతర దేశాల సలహాలు ఇవ్వడంతో



అగ్రభాగాన ఉన్నదని గుర్తు చేశారు తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావాల్సింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని మరియు వారి కోరికలకు సహకారం చేసి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పయనించి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలియజేశారు కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భావితరాలకు పునాది వేస్తుందని కావున ప్రతి విద్యార్థి ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనంగా ఉండాలని చెప్పారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ ద్వితీయా సంవత్సరం విద్యార్థులు పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్ గుణ మామిడి కొమ్మమీదనాటికలు మరియు పలువురు విద్యార్థులు ఆలా పెంచిన స్నేహమేరా జీవితం స్నేహమేరా లోకం, వచ్చిందమ్మా వచ్చింది విజయం వచ్చింది గేయాలు ఆలోచింపజేశాయి. అధ్యాపకులకు విద్యార్థులు పలు వినోద భరితమైన కార్యక్రమాలను నిర్వహించి తీరు అత్యంత ఆకర్షణీయంగా నిలిచింది పాఠశాల జీవితంలో చక్కటి విద్య సహాయక సహకారాలు అందించినందుకు డాక్టర్ వి నరేందర్ రెడ్డి ను విద్యార్థులు ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి పార్వతి దేవి సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయం ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా సోమవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి కుంభమేళతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాల శైలజ బాలకిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, అర్చకులు ఎలబాక రాజగోపాల శర్మ, పొదిల రమేష్, పెద్ది మల్లారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శివాలయ ధ్వజస్తంభ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయ ధ్వజస్తంభ వేడుకలలో భాగంగా సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ట తో పాటు పార్వతి సమేత మహాలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ లు రాగా ఆలయ కమిటీ చైర్మన్ వాల శైలజ బాల కిషన్ రావు, సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ధ్వజ స్తంభ ప్రతిష్ట తో పాటు మహాగణపతి, పార్వతి సమేత లింగేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ వనమాల సాదావా రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచులు లక్ష్మి మల్లారెడ్డి, జ్యోతి రమేష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 350 వ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో చత్రపతి శివాజీ 350 వ జయంతి పురస్కరించుకొని నాయకులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ చేసిన సేవలను గుర్తు చేశారు. యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడని, మంత్రి మండలి, విదేశాంగ విధానం, పటిష్టమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడని పేర్కొన్నారు. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహరాజు, ఆదిరెడ్డి, రవీందర్, శంకర్, గోపీనాథ్, శ్రీనాథ్, హరీష్, లక్ష్మణ్, రాజయ్య, సతీష్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల సమ్మక్క – సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రంగనాయకుల గుట్ట వద్ద గల సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎండోమెంట్ అధికారులతో, సమ్మక్క జాతర చైర్మన్ మూగల రాజిరెడ్డి తో ఏర్పాట్లపై పోలీసు శాఖ తీసుకునే చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మక్క జాతర రూట్ మ్యాప్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మూగల రాజిరెడ్డి, హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఈ. చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ అధికారులు సుధాకర్, మారుతీ రావు, జాతర వైస్ చైర్మన్ సురుకంటి తిరుపతి రెడ్డి, మిడిదొడ్డి రాజు, నానాజీ, రాఘవేంద్ర, సంపత్, కొమురయ్య సుంకరి రాజేందర్, ఉమా శంకర్, మున్సిపల్ సిబ్బంది ప్రతాపరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతోత్సవ శోభ యాత్ర

**సూర్య సిరిసిల్ల టౌన్**



16వ ఏటనే కత్తి పట్టి యుద్ధం చేసిన మహావీరుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా జరిగాయి. మహా పరాక్రమశాలి ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సిరిసిల్ల పట్టణంలో ఘనంగా జరిగాయి. విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటాన్ని సిరిసిల్ల పాత బస్టాండ్ నుండి పెద్ద బజార్,గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పులతో మహిళలలు,పురుషులు,చిన్నారుల నృత్యాలతో శివాజీ శోభాయాత్ర నేత్రపర్వంగా సాగింది. యువత పెద్ద ఎత్తున పాల్గొని వీర శివాజీని తలుస్తూ నినాదాలు చేశారు.మరోవైపు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివ రాములు, చేపూరి అశోక్,బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,నవీన్ యాదవ్, గుంటుక పురుషోత్తం,బుర్ర లింగమూర్తి,బండారి సంతోష్,రాయిని హరికృష్ణ, గౌతమ్, రాహుల్, వేణు, భరత్, నవీన్, కృష్ణ, క్రాంతి, రాజు పాల్గొన్నారు.

## మండల బిజెపి పార్టీలో నూతన నియామకాలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల బిజెపి శాఖ అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి , మండల బిజెపి కమిటీలో నూతన నియమాకాలు చేపట్టినట్లు ప్రకటన ద్వారా తెలిపారు.బీజేపీ పార్టి కిసాన్ మోర్చా మండల అధ్యక్షలుగా మాల్కాపూర్ గ్రామనికి చెందిన అమిరిశెట్టి గంగయ్యను నియమించరు. మండల బీజేపీ ఉపాధ్యక్షులుగా మారం ఉపెందర్, బోగోజి గంగదర్ చారి, రెడ్డవేని రాజు లను నియమించారు.

## సమ్మక్క జాతరకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు - ధర్మకర్తలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలోని సమ్మక్క – సారలమ్మ జాతరకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ధర్మకర్తలు కీర్తిశేషులు కర్ర గోపాల్ రెడ్డి కుమారులు హరిన్ రెడ్డి, వినయ్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మానేరు కు ఆనుకుని ఉండే అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడంతో ఇక్కడ ప్రజలు చాలా నమ్మకంతో వస్తారని తెలిపారు. గత 40 సంవత్సరాలు నుండి జాతర కర్ర వంశీయులు ఏర్పాట్లు చేస్తున్నట్లు, జాతరకు వచ్చే భక్తులకు రోడ్డు, త్రాగునీరు తో పాటు మహిళలకు స్నానపు గదులు ఏర్పాట్ల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రాజు, బీరయ్య, బుజ్జన్న, అశోక్, అనిల్, కొండల్, కిరణ్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీటీసీ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో సిడిపి నిధుల నుండి మంజూరైన నాలుగు లక్షల రూపాయలతో అడవి శ్రీరాంపూర్ మెయిన్ రోడ్డు నుండి ఎడ్ల రవీందర్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డును కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎంపిటిసి దొడ్డ గీతా రాణి బాలాజీ గ్రామ కార్యదర్శి చొప్పరి రాకేష్ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ నిధులు నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా, మాజీ వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్, ఆకోజ్ అశోక్, నాంసాని సదయ్య, మూగ రవి, బైరీ రాజు, మండల రవీందర్, ఉప్పు శంకర్, దొడ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సమ్మక్క జాతర చైర్మన్‌గా మూగల రాజిరెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క – సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ గా పెద్ద పాపయ్యపల్లికి చెందిన మూగల రాజిరెడ్డిని నియమిస్తూ ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా చురుకంటి తిరుపతిరెడ్డి, సొల్లు హైమావతి, వలుగు తిరుపతి, కొలిపాక రమేష్, గడ్డం రాఘవేందర్, సుంకరి రాజేందర్ లను నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజురాబాద్ సమ్మక్క జాతర చైర్మన్ పదవి తనకు ఇవ్వడం పట్ల కృతజ్ఞత తెలిపారు. భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేయిస్తానని, అందరి సహకారంతో జాతర దిగ్విజయంగా నడిపిస్తానని ఆయన తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**సూర్య, చొప్పదండి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష లలో ఒత్తిడి గురి కాకుండా, మానసిక ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదివేందుకు తద్వారా మంచి మార్కులు సాధించేందుకు ప్రేరణ తరగతులు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పృథ్వీరెడ్డి ఎండి. సైకాలజిస్ట్ మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు వాటి నివారణకు సంబంధించిన అనేక విషయాలను వారికి వివరించడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులకు నిద్రలేమి ,తలనొప్పి ఉన్నవారు సరైన ఆహార నియమాలను పాటిస్తూ, అవసరమైతే వైద్యులను సంప్రదించి భయం లేకుండా పదవ తరగతి వార్షిక ఆత్మ విశ్వాసంతో సంసిద్ధులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.శ్రీనివాస్, బి రాహుల్ ఎన్సీడీపీసీ కోఆర్డినేటర్స్ ఏఎన్ఎమ్ విజయలక్ష్మి , ఆశ వర్కర్ సునీత, లావణ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ను అభినందించిన సిఐ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఖదీర్ ఇటీవల సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికై నియామక పత్రం అందుకున్న సందర్భంగా సోమవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ బొల్లం రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాంబయ్య గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ దేవాలయం వద్ద బోరు బావి నిర్మాణం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామ శివారు లో ఉన్న దుర్గమ్మ దేవాలయం వద్ద సోమవారం ఎంపిటిసి దొప్పాల హైమవతి – జలంధర్ బోరు బావి నిర్మాణం చెపట్టారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మండల పరిషద్ నిధులు రూ :లక్ష ఇరవై ఐదు వేలు మంజూరు అయ్యాయని, ఆ నిధులతో బోరు, మోటార్ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షుడు చుక్క దేవరాజ%శీ%,పి ఎ సి ఎస్ సభ్యులు గుంట మహేష్, ఆకుల నర్సయ్య, కందరి కిషన్ రెడ్డి,పొన్నం నరేందర్, ముంజ దశ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు, గ్రామ స్తులు ఉన్నారు.

# శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య,ఇల్లంతకుంట**

నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ స్ట్రక్షన్,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న నిర్మాణ రంగ వృత్తి విద్యల స్కిల్ అప్ గ్రేడేషన్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకువాలని ఎన్ ఏ సి అసిస్టెంట్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని చిన్న జీయర్ స్వామీ ట్రస్ట్ భవనంలో గత రెండు మాసాలుగా ఒకటవ బ్యాచ్,2వ బ్యాచ్ లో శిక్షణ పొందిన 26 మంది ప్లంబార్,24మంది పెయింటర్స్ లో స్కిల్ ఆఫ్ గ్రేడషన్ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎన్ ఏ సి అసిస్టెంట్ డైరెక్టర్ పి అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన 45ఏళ్ల పురుషులు, స్త్రీలకు నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ స్ట్రక్షన్ ద్వారా 15 రోజులు పలు ఉచిత స్కిల్ అప్ గ్రేడేషన్ శిక్షణ ఇస్తూ ట్రెనింగులో నోటుబుక్ పెన్ను టీషర్ట్ హెల్మెట్ బ్యాగుతో పాటు రోజుకు రూ.300 చొప్పున ఇస్తూ,మధ్యాహ్నం భోజనం వసతి కల్పిస్తూ ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ అందజేస్తుందని, సర్టిఫికెట్ విదేశాలకు వెళ్లడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు.లేబర్ కార్డు కలిగిన వారు పై ఆధారపడ్డ భార్యలు లేదా 18 సంవత్సరాలు దాటిన బిడ్డలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మూడు నెలలు ఇచ్చి కుట్టు మిషన్ ఫ్రీగా ఇచ్చి దానితోపాటు ప్రభుత్వ సర్టిఫికెట్ ఇవ్వబడును మరియు లేబర్ కార్డు కలిగి వున్న వారు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధి సాధించాలన్నారు. మరో కొద్ది రోజుల్లో 3 బ్యాచ్ శిక్షణ తరగతులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ. ఉమామహేశ్వర్ శర్, కోర్స్ ఉపాధ్యాయుడు, శిక్షణ పూర్తి చేసిన యువతి యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలకేంద్రంలో సోమవారం రోజు చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలో బైక్ ల ర్యాలీ నిర్వహించారు.బైక్ ల ర్యాలీలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గోస్కి మధు,మ్యకెల రాజశేఖర్,మేడిపల్లి ప్రవీణ్,తోపారపు గణేష్, కాశ శంకరా చారి,మేడిపల్లి రాజశేఖర్,యువకులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులతో భార్య మృతి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామానికి చెందిన కొండుగారి దేవరాజు అనే వ్యక్తికి మూడు స%శీ%వత్సరాల క్రితము లాస్యను వివాహము చేయడం జరిగింది.సిద్ధిపేటలో ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న లాస్యను భర్త దేవరాజు అనుమానంతో వేదింపులకు గురిచేస్తూన్నడని ఆదివారం రోజున మధ్యాహ్నము లాస్య ఉరి వేసుకొన్నదని తెలుపగా, సిద్దిపేట హాస్పిటల్ వెళ్ళి చూడగా లాస్య మృతి చెందిందని తెలిపారు.మృతికి కారణము భర్త దేవరాజు,మామ నర్సయ్య, అత్తమ్మ, వజ్రమ్మ, ప్రవీణ్, కల్యాణి,అని మృతురాలి తండ్రి నా%శీ% పెల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణికి 37 దరఖాస్తులు

### -అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణికి 37 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో సోమ వారం నిర్వహించిన ప్రజా వాణిలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ శాఖకు 20, సర్వే శాఖకు 3, డీ ఎంహెచ్ఓ, సిరిసిల్ల మున్సిపల్, డీపీఓ కార్యాలయాలకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఆర్డీఓ, తంగళ్ళపల్లి ఎంపీడీవో, ఎస్పీ, ఏరియా ఆస్పత్రి, ఉపాధి కల్పన, విద్య శాఖకు, మిషన్ భగీరథ వారికి ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చాయి.ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధుసూదన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### - జిల్లా కలెక్టరేట్ క్షేత్ర పరిశీలనకు ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం క్షేత్ర పరిశీలనకు వచ్చారు. %×ణూజ% లోని అన్ని కార్యాలయాలను సందర్శించి, కార్యకలాపాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ఎన్.ఖీమ్యా నాయక్ ను కలిశారు.



## అన్నపూర్ణ జలం బిక్క వాగుకు విడుదల చేయాలి.

### - బిక్క వాగు బ్రిడ్జిపై బిజెపి నాయకుల ధర్నా.

**సూర్య, ఇల్లంతకుంట**

మండలం లోని అనంతగిరిలోని అన్నపూర్ణ జలాశయం జలం ను బిక్క వాగు లోకి విడుదల చేయాలని మండల కేంద్రం శివారు లో గల వంతడుపుల వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి పై బైటయించి మండల బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి వరి పంటలు ఎండిపోతున్న తరుణంలో అన్నపూర్ణ జలాలను బిక్కవాగులోకి వదిలి మండల రైతులపంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆందోళన కార్యక్రమాలు చేపట్టెందుకు వెనకాదబొమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్,వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలరత్న అవార్డు పొందిన చిన్నారి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న మల్యాల నరేష్ లత ల కూతురు మల్యాల నేహాశ్రీ బాలరత్న అవార్డు అందుకున్నది.నేహ శ్రీ చిన్నతనం నుండి భరతనాట్యం,ఫోక్ డాన్స్,సినిమాల డ్యాన్స్ లలో శిక్షణ పొందుతూ ఇటివలే మాస్క్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఆధ్వర్యంలో జూనియర్ డ్యాన్స్ పోటీలు నిర్వహించగా,నేహ శ్రీ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కామెడీ నటుడు యూట్యూబ్ స్టార్ సదయ్య చేతుల మీదుగా అవార్డు సర్టిఫికెట్ అందుకున్నారు.చిన్నతనంలోనే నాలుగు జిల్లాలు నిర్వహించిన పోటీలలో పాల్గొని మొదటి బహుమతి గెలుపొంది ఇటిక్యాల గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన నేహాశ్రీ ని గ్రామస్తులు,పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి టౌన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా కళ్యాణపు శ్రీనివాస్ ను చొప్పదండి టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ నియమించారు. నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ ఆకుల అజయ్,చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, సత్తు శ్రీనివాస్, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు వలి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క జాతరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

### - ఏసిపి శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క – సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తు న్నట్లు హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ లో హుజురాబాద్, జూపాక, జమ్మికుంట, వీణవంక, చల్లూరు తదితర గ్రామాల్లో సమ్మక్క – సారలమ్మ జాతరలు నిర్వహిస్తారని అన్నారు. జాతరల సందర్భంగా ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో జాతరలు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు జరిగే విధంగా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులకు తెలిసే విధంగా రూట్ మ్యాప్ లను తయారుచేసి పోస్టర్లను ఆవిష్కరణ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, జాతర కమిటీ చైర్మన్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన పూంద్ర రాజరెడ్డి (65) ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రాజరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నాడని మానసిక ఆవేదనతో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి గ్రామం లోని ఓ కొట్టంలో ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడని కుటుంబీకులు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెందాడని మృతుడి భార్య పుంద్ర పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## చత్రపతి శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి.

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

**సూర్య, రాయికల్**

చత్రపతి శివాజీ ఆశయాలను ప్రతి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో శివాజీ గోనెకాపు సంగం ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ సమాజ శ్రేయస్సుకోసం,హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు.అలాగే మండలంలోని రామాజీపేట శివాజీ గోనెకాపు సంఘం,ఇటిక్యాలలో యువ యాదవ యూత్ ఆధ్వర్యంలో అల్లిపూర్, మైతాపూర్,భూపతిపూర్ తదితర గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**సూర్య- కోరుట్ల**

హిందూ హృదయ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, వారితో పాటు బీజేపీ ,బూత్ అధ్యక్షులు శిరీష్ రాము ,సాయి ,సుధాకర్, అన్వేష్ ,రాజేష్ ,శ్రీదర్ , కోరుట్ల మండలం బిసి సెల్ అధ్యక్షుడు ముక్కెరలింబాద్రి ,స్వామి, రాము ,లక్ష్మణ్, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.